కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 11, జులై 2026 16 పేజీలు



ధర్మపురి,ప్రభాతవార్త : యువకులు,విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను పాడు చేసుకోకూడదని,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో శుక్రవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్య క్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

మత్తు పదార్థాలతో
జీవితాలు పాడవుతాయి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దాం..
రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్..

2 లో



క్రీడలతోనే మానసిక శారీరక
దృఢత్వం

అనునిత్యం విధులలో ఉండే పోలీసులకు
వార్షిక క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి
అట్టహాసంగా ప్రారంభమైన
4వ వార్షిక జిల్లా పోలీసు క్రీడలు
2 రోజులపాటు కొనసాగనున్న పోటీలు
క్రీడాకారులను ఉత్సాహపరిచిన
ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: క్రీడలతో స్నేహ భావం పొందడంతో పాటు పని ఒత్తిడి నుండి రిలీఫ్ అవడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అనునిత్యం విధులలో, నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. మొదటగా క్రీడలను ప్రారంభి స్తున్నట్లు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు.

ఎస్ఐఆర్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి



2లో

ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి పవన్ కుమార్ శర్మ ఆదేశం

ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎస్ఐఆర్ కార్యక్రమానికి కలెక్టర్లు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి పవన్ కుమార్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2026 కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.

సింగరేణిలో అధికారుల ప్రతిఘటన

2లో

చరిత్రలో తొలిసారి 2,500 మంది అధికారుల ఉద్యమం

రూ.277 కోట్ల పీఆర్‌పీ బకాయిలు, పే అప్‌గ్రేడేషన్‌పై ఆగ్రహం

వేతన వ్యత్యాసాలు, పదోన్నతుల్లో జోక్యంపై తీవ్ర అభ్యంతరం

యాజమాన్యం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేసే హెచ్చరిక

గోదావరిఖని ,ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఎన్నడూ లేని పరిస్థితి నెలకొంది. కార్మికుల సమ్మెలు, నిరసనలు గతంలో ఎన్నోసార్లు జరిగినా, సంస్థ నిర్వహణలో కీలక పాత్ర పోషించే అధికారులు, ఎగ్జిక్యూ టివ్‌లు వేల సంఖ్యలో రోడ్డెక్కడం మాత్రం ఇదే తొలిసారి. దాదాపు 2,500 మంది అధికారులు సంస్థవ్యాప్తంగా ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం సింగరేణిలో కొత్త చర్చకు దారితీసింది.



సింగరేణిలో అధికారుల ప్రతిఘటన!

చరిత్రలో తొలిసారి 2,500 మంది అధికారుల ఉద్యమం

రూ.277 కోట్ల పీఆర్‌పీ బకాయిలు, పే అప్‌గ్రేడేషన్‌పై ఆగ్రహం

వేతన వ్యత్యాసాలు, పదోన్నతుల్లో జోక్యంపై తీవ్ర అభ్యంతరం

యాజమాన్యం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేసే హెచ్చరిక



గోదావరిఖని ,ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఎన్నడూ లేని పరిస్థితి నెలకొంది. కార్మికుల సమ్మెలు, నిరసనలు గతంలో ఎన్నోసార్లు జరిగినా, సంస్థ నిర్వహణలో కీలక పాత్ర పోషించే అధికారులు, ఎగ్జిక్యూటివ్‌లు వేల సంఖ్యలో రోడ్డెక్కడం మాత్రం ఇదే తొలిసారి. దాదాపు 2,500 మంది అధికారులు సంస్థవ్యాప్తంగా ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం సింగరేణిలో కొత్త చర్చకు దారితీసింది. కొత్తగూడెంలోని కార్పొరేట్ కార్యాలయం నుంచి రామగుండం, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి, సత్తుపల్లి వరకు ప్రతి ఏరియాలో ఉద్యమం ఒకేసారి ప్రారంభం కావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. సాధారణంగా యాజమాన్యం, కార్మికుల మధ్య వారధిగా వ్యవహరించే అధికారులు ఇప్పుడు తమ హక్కుల కోసం ఉద్యమ బాట పట్టడం సంస్థలో అసంతృప్తి ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తోంది.ఈ ఉద్యమానికి కేంద్రబిందువుగా నిలిచింది పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ) బకాయిల సమస్య. రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన రూ.277 కోట్ల బకాయిలు ఇప్పటికీ విడుదల కాకపోవడంపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 202223 సంవత్సరానికి సంబంధించిన రూ.117 కోట్లు, 202324 సంవత్సరానికి సంబంధించిన రూ.160 కోట్లు కలిపి మొత్తం రూ.277 కోట్లను చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి డైరెక్టర్ల బోర్డు ఈ చెల్లింపులకు ఇప్పటికే ఆమోదం తెలిపినా, రాష్ట్ర ప్రభుత్వ తుది అనుమతి ఆలస్యం కావడంతో నిధులు విడుదల కాలేదని అధికారులు చెబుతున్నారు. బోర్డు ఆమోదించిన నిధులు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉండడం అధికారుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది.పీఆర్‌పీతో పాటు పే అప్‌గ్రేడేషన్ అంశం కూడా ఉద్యమాన్ని మరింత వేడెక్కిస్తోంది. దేశంలోని ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థ అయిన కోల్ ఇండియాలో అధికారులకు అమలు చేస్తున్న వేతన సవరణ విధానాన్ని సింగరేణిలోనూ అమలు చేయాలని వారు కోరుతున్నారు. ఉత్పత్తి లక్ష్యాలు, భద్రతా ప్రమాణాలు, గనుల నిర్వహణ, సాంకేతిక బాధ్యతలు అన్నీ అధికారుల భుజాలపై ఉన్నప్పటికీ, వేతనాల్లో మాత్రం తగిన గుర్తింపు లభించడం లేదని అసోసియేషన్ పేర్కొంటోంది. ఒకే రంగంలో పనిచేస్తున్న అధికారులకు రెండు వేర్వేరు సంస్థల్లో ఇంత పెద్ద వ్యత్యాసం ఉండటం సమంజసం కాదని వారు వాదిస్తున్నారు.అధికారుల ఆవేదనకు మరో ప్రధాన కారణం వేతన వైరుధ్యాలు. బొగ్గు గనుల వేతన ఒప్పందం పరిధిలో పనిచేసే కొందరు కార్మికుల మొత్తం వేతనాలు, అలవెన్సులు కలిపి చూస్తే అధికారుల కంటే ఎక్కువగా ఉన్నాయని సంఘం పేర్కొంటోంది. సాంకేతిక నైపుణ్యం, పరిపాలనా బాధ్యతలు, ప్రమాదకర పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్న అధికారులకు తగిన స్థాయిలో వేతనాలు లేకపోవడం వల్ల ఉద్యోగుల్లో నిరుత్సాహం పెరుగుతోందని అంటున్నారు. ఈ వేతన వ్యత్యాసాలను వెంటనే సరిదిద్దాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ప్రమోషన్లు, బదిలీల వ్యవహారంలో కూడా అధికారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పనితీరు, అర్హత, సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా జరిగే ప్రక్రియ ప్రస్తుతం ప్రభావితమవుతోందని ఆరోపిస్తున్నారు. రాజకీయ జోక్యం పెరగడం వల్ల ప్రతిభకు ప్రాధాన్యం తగ్గుతోందని, దీంతో అధికారుల్లో నమ్మకం దెబ్బతింటోందని అసోసియేషన్ అభిప్రాయపడుతోంది. సంస్థ ప్రయోజనాల కంటే ఇతర అంశాలకు ప్రాధాన్యం పెరగడం సింగరేణి భవిష్యత్తుకు మంచిది కాదని హెచ్చరిస్తోంది.ప్రస్తుతం అధికారులు విధులకు పూర్తిగా దూరం కాకపోయినా, కార్యాలయాల ఎదుట ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. యాజమాన్యం, ప్రభుత్వం త్వరగా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే సింగరేణి ఉత్పత్తి లక్ష్యాల సాధన, కొత్త బొగ్గు గనుల అభివృద్ధి, విద్యుత్ రంగ అవసరాల నేపథ్యంలో అధికారుల ఉద్యమం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం, యాజమాన్యం చర్చల ద్వారా త్వరిత గతిన పరిష్కారం కనుగొంటుందా? లేక ఉద్యమం మరింత ముదిరి బొగ్గు ఉత్పత్తిపైనా ప్రభావం చూపుతుందా? అన్నది ఇప్పుడు సింగరేణి వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.



మత్తు పదార్థాలతో
జీవితాలు పాడవుతాయి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దాం.

రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్..

ధర్మపురి,ప్రభాతవార్త : యువకులు,విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను పాడు చేసుకోకూడదని,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో శుక్రవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు సన్మార్గంలో నడుచుకోవాలని, విద్యా, నైపుణ్యాలతో పాటు, క్రీడల్లో రాణించేలా దృష్టి సారించాలని సూచించారు.ఒకసారి మత్తు పదార్థాలకు బానిసైతే వారితోపాటు, వారి కుటుంబ సభ్యులు సైతం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లోనే ఉందని,యువశక్తి వృధాగా పోకూడదని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉన్నతి కోసం నిరంతరం కష్టపడుతుంటారని, వారి ఆశలను నెరవేర్చడం తాము కృషి చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు బానిసైతే దాని నుండి బయటపడడం చాలా కష్టమని,ఎట్టి పరిస్థితుల్లో వాటిని అలవాటు చేసుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా సమాజంలో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, అడిషనల్ ఎస్పీ చైతన్ నితిన్, డి.ఎస్.పి పురుషోత్తం రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మీ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సైలు మహేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక శారీరక ధృడత్వం

అనునిత్యం విధులలో ఉండే పోలీసులకు వార్షిక క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి

అట్టహాసంగా ప్రారంభమైన 4వ వార్షిక జిల్లా పోలీసు క్రీడలు

రెండు రోజులపాటు కొనసాగనున్న క్రీడా పోటీలు

వాలీబాల్, రన్నింగ్ పోటీలను ప్రారంభించిన ఎస్పీ

క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: క్రీడలతో స్నేహ భావం పొందడంతో పాటు పని ఒత్తిడి నుండి రిలీఫ్ అవడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అనునిత్యం విధులలో, నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. మొదటగా క్రీడలను ప్రారంభి స్తున్నట్లు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. తదుపరి పరేడ్ మైదానం పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేయడం జరిగింది. తదుపరి స్పోర్ట్స్ జెండాను అధికారుల సమక్షంలో ఎస్పి ఆవిష్కరించడం జరిగింది. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించి క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందవలసిందిగా తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. తదుపరి రన్నింగ్, వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా ఎస్పీ గారు ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ముఖ్యం గా ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు అందులో వాలీ బాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ లాంటి వివిధ అంశా లలో ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదన పు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, రాజకుమార్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, సైదులు,వేణు,ఎస్. ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ కార్యక్రమానికి
కలెక్టర్లు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి పవన్ కుమార్ శర్మ ఆదేశం

ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎస్ఐఆర్ కార్యక్రమానికి కలెక్టర్లు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి పవన్ కుమార్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2026 కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొనగా, పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం మాత్రమే డిజిటలైజ్ అయిందని, మిగిలిన 14 రోజుల్లోనే దీనిని వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి రోజూ కనీసం 8 శాతం చొప్పున డిజిటలైజేషన్ జరిగేలా చూడాలన్నారు. ఇంకా పంపిణీ చేయాల్సిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేయాలని, ఇప్పటి వరకు ఒక్క ఫారాన్ని కూడా డిజిటలైజ్ చేయని బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కలెక్టర్లు ప్రతి రోజు ఐదుగురు బీఎల్‌వోలకు ఫోన్ చేసి పురోగతి సమీక్షించాలని, 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ పనితీరును అభినందించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లా కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, ఎలక్షన్ డీటీ ధీరజ్ పాల్గొన్నారు.

కమాన్ జంక్షన్ వద్ద
రోజూ తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య

భారీ వాహనాల రాకపోకలతో వాహనదారులు, పాదచారుల ఇబ్బందులు..

కూడలిని విస్తరించాలని పెద్దపల్లి జిల్లా ప్రజల డిమాండ్



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలోని కమాన్ జంక్షన్ వద్ద రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ఇక్కడి నుంచి భారీ వాహనాలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుండటంతో తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు, నడిచి వెళ్లే పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోకి వచ్చే, వెళ్లే వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడం వల్లే కమాన్ జంక్షన్ వద్ద రద్దీ అధికమవుతోంది. ఇక్కడి రోడ్డు వెడల్పు చాలా తక్కువగా ఉండ టంతో పెద్ద వాహనాలు మలుపులు తిరిగే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల అత్యవసర సేవల వాహనాలు కూడా ఈ ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయని వారు చెబుతున్నారు. ఈ పరిస్థితుల వల్ల ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, గతంలో కూడా ఇక్కడ ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం చోటు చేసుకుందని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కా రంగా కమాన్ జంక్షన్‌ను వెంటనే విస్తరించాలని, పట్టణ ప్రధాన రహదా రులను వెడల్పు చేయాలని కోరుతున్నా రు. అలాగే బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి భారీ వాహనాలను పట్టణం వెలుపలి నుంచే మళ్లించా లని ప్రజలు కోరుతున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ఈ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సింగరేణి అధికారుల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి

వినతిపత్రం అందజేసిన తొలి ప్రాంత అధికారులు

ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానన్న రాజ్ ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి తొలి ప్రాంతానికి చెందిన అధికారుల వేతనాలు, బకాయిల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ హామీ ఇచ్చారు.సింగరేణి తొలి ప్రాంత అధికారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం దాదాపు 70 మంది అధికారులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారులు వివరించారు.బొగ్గు ఇండియా సంస్థ అధికారులకు అమలవుతున్న విధంగానే సింగరేణి అధికారులకు కూడా వేతనాల మెరుగుదల అమలు చేయాలని, గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనితీరు ఆధారిత ప్రోత్సాహక బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇతర భత్యాలను కూడా వర్తింపజేయాలని కోరారు.అధికారుల వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే వెంటనే సింగరేణి సంస్థ ఉన్నతాధికారితో దూరవాణిలో మాట్లాడి సమస్యలను వివరించారు. అనంతరం ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని అధికారులకు భరోసా ఇచ్చారు. త్వరలోనే ఈ సమస్యల పరిష్కారంపై మంచి ఫలితం వచ్చేలా ప్రయత్నిస్తానని తెలిపారు.అధికారుల సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు అధికారుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తొలి ప్రాంతానికి చెందిన అధికారులు, సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిందితుడికి పదేళ్ల శిక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక మహిళపై అత్యాచారం కేసులో నిందితుడికి కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్ష, 6,000 రూపాయల జరిమానా విధిస్తూ కీలక తీర్పు వెలువరించింది.ఈ మేరకు జగిత్యాల ఒకటవ అదనపు జిల్లా అండ్ సెషన్స్ న్యాయమూర్తి జి.సునీత రవీంద్ర రెడ్డి నిందితుడిని దోషిగా తేలుస్తూ ఈ శిక్షా ఖరారు చేశారు.వివరాల్లోకి వెళితే,2024 ఆగస్టు నెలలో వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ మహిళపై గంగుల సనత్ కుమార్ అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ ఉమాసాగర్ సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేయగా, అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్ నరసింహ రెడ్డి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి పటిష్టమైన ఆధారాలతో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో 'భరోసా' కేంద్రం సిబ్బంది బాధితురాలికి అండగా నిలిచి న్యాయసలహాలు అందించారు.కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య బాధితురాలి తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించగా,కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టారు.నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితుడికి ఈ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.ఈ తీర్పుపై జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పందిస్తూ, సమాజంలో మహిళలు,యువతులు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులు లేదా లైంగిక దాడుల వంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని పిలుపునిచ్చారు.మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా,నిందితులకు కఠిన శిక్షలు పడేలా ప్రాసిక్యూషన్ సమన్వయంతో పటిష్టమైన దర్యాప్తు చేపడతామని స్పష్టం చేశారు. సమాజంలో నేరాలకు పాల్పడే వారు చట్టం నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా నిరంతరం కృషి చేసిన పీపీ బిట్ల నర్సయ్య,దర్యాప్తు అధికారి రామ్ నరసింహ రెడ్డి,ఎస్ఐ ఉమాసాగర్,సీఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్,సీఎంఎస్ కానిస్టేబుళ్లు రాజు,కిరణ్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

సింగరేణిలో అధికారుల ప్రతిఘటన!

చరిత్రలో తొలిసారి 2,500 మంది అధికారుల ఉద్యమం

రూ.277 కోట్ల పీఆర్‌పీ బకాయిలు, పే అప్‌గ్రేడేషన్‌పై ఆగ్రహం

వేతన వ్యత్యాసాలు, పదోన్నతుల్లో జోక్యంపై తీవ్ర అభ్యంతరం

యాజమాన్యం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేసే హెచ్చరిక

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఎన్నడూ లేని పరిస్థితి నెలకొంది. కార్మికుల సమ్మెలు, నిరసనలు గతంలో ఎన్నోసార్లు జరిగినా, సంస్థ నిర్వహణలో కీలక పాత్ర పోషించే అధికారులు, ఎగ్జిక్యూటివ్‌లు వేల సంఖ్యలో రోడ్డెక్కడం మాత్రం ఇదే తొలిసారి. దాదాపు 2,500 మంది అధికారులు సంస్థవ్యాప్తంగా ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం సింగరేణిలో కొత్త చర్చకు దారితీసింది. కొత్తగూడెంలోని కార్పొరేట్ కార్యాలయం నుంచి రామగుండం, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి, సత్తుపల్లి వరకు ప్రతి ఏరియాలో ఉద్యమం ఒకేసారి ప్రారంభం కావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. సాధారణంగా యాజమాన్యం, కార్మికుల మధ్య వారధిగా వ్యవహరించే అధికారులు ఇప్పుడు తమ హక్కుల కోసం ఉద్యమ బాట పట్టడం సంస్థలో అసంతృప్తి ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తోంది.ఈ ఉద్యమానికి కేంద్రబిందువుగా నిలిచింది పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ) బకాయిల సమస్య. రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన రూ.277 కోట్ల బకాయిలు ఇప్పటికీ విడుదల కాకపోవడంపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 202223 సంవత్సరానికి సంబంధించిన రూ.117 కోట్లు, 202324 సంవత్సరానికి సంబంధించిన రూ.160 కోట్లు కలిపి మొత్తం రూ.277 కోట్లను చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి డైరెక్టర్ల బోర్డు ఈ చెల్లింపులకు ఇప్పటికే ఆమోదం తెలిపినా, రాష్ట్ర ప్రభుత్వ తుది అనుమతి ఆలస్యం కావడంతో నిధులు విడుదల కాలేదని అధికారులు చెబుతున్నారు. బోర్డు ఆమోదించిన నిధులు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉండడం అధికారుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది.పీఆర్‌పీతో పాటు పే అప్‌గ్రేడేషన్ అంశం కూడా ఉద్యమాన్ని మరింత వేడెక్కిస్తోంది. దేశంలోని ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థ అయిన కోల్ ఇండియాలో అధికారులకు అమలు చేస్తున్న వేతన సవరణ విధానాన్ని సింగరేణిలోనూ అమలు చేయాలని వారు కోరుతున్నారు. ఉత్పత్తి లక్ష్యాలు, భద్రతా ప్రమాణాలు, గనుల నిర్వహణ, సాంకేతిక బాధ్యతలు అన్నీ అధికారుల భుజాలపై ఉన్నప్పటికీ, వేతనాల్లో మాత్రం తగిన గుర్తింపు లభించడం లేదని అసోసియేషన్ పేర్కొంటోంది. ఒకే రంగంలో పనిచేస్తున్న అధికారులకు రెండు వేర్వేరు సంస్థల్లో ఇంత పెద్ద వ్యత్యాసం ఉండటం సమంజసం కాదని వారు వాదిస్తున్నారు.అధికారుల ఆవేదనకు మరో ప్రధాన కారణం వేతన వైరుధ్యాలు. బొగ్గు గనుల వేతన ఒప్పందం పరిధిలో పనిచేసే కొందరు కార్మికుల మొత్తం వేతనాలు, అలవెన్సులు కలిపి చూస్తే అధికారుల కంటే ఎక్కువగా ఉన్నాయని సంఘం పేర్కొంటోంది. సాంకేతిక నైపుణ్యం, పరిపాలనా బాధ్యతలు, ప్రమాదకర పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్న అధికారులకు తగిన స్థాయిలో వేతనాలు లేకపోవడం వల్ల ఉద్యోగుల్లో నిరుత్సాహం పెరుగుతోందని అంటున్నారు. ఈ వేతన వ్యత్యాసాలను వెంటనే సరిదిద్దాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ప్రమోషన్లు, బదిలీల వ్యవహారంలో కూడా అధికారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పనితీరు, అర్హత, సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా జరిగే ప్రక్రియ ప్రస్తుతం ప్రభావితమవుతోందని ఆరోపిస్తున్నారు. రాజకీయ జోక్యం పెరగడం వల్ల ప్రతిభకు ప్రాధాన్యం తగ్గుతోందని, దీంతో అధికారుల్లో నమ్మకం దెబ్బతింటోందని అసోసియేషన్ అభిప్రాయపడుతోంది. సంస్థ ప్రయోజనాల కంటే ఇతర అంశాలకు ప్రాధాన్యం పెరగడం సింగరేణి భవిష్యత్తుకు మంచిది కాదని హెచ్చరిస్తోంది.ప్రస్తుతం అధికారులు విధులకు పూర్తిగా దూరం కాకపోయినా, కార్యాలయాల ఎదుట ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. యాజమాన్యం, ప్రభుత్వం త్వరగా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే సింగరేణి ఉత్పత్తి లక్ష్యాల సాధన, కొత్త బొగ్గు గనుల అభివృద్ధి, విద్యుత్ రంగ అవసరాల నేపథ్యంలో అధికారుల ఉద్యమం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం, యాజమాన్యం చర్చల ద్వారా త్వరితగతిన పరిష్కారం కనుగొంటుందా? లేక ఉద్యమం మరింత ముదిరి బొగ్గు ఉత్పత్తిపైనా ప్రభావం చూపుతుందా? అన్నది ఇప్పుడు సింగరేణి వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.



నేరాలు-దారుణాలు



మస్కట్ జైలులో ధర్మారం వాసి మృతి

మిన్నంటిన కుటుంబసభ్యుల రోదనలు

మృతదేహాన్ని స్వదేశానికి రప్పించాలంటున్న గ్రామస్తులు

ప్రభుత్వాన్ని వేడుకుంటున్న బాధిత కుటుంబం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



గంపెడు ఆశలతో గల్ఫ్ దేశం వెళ్లిన ఓ యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఆసరి వెంకటేశ్వర్లు (40) గత 3ఏళ్ళ క్రితం ఒమన్ దేశం వెళ్ళాడు. అయితే వీసా గడువు ముగిసిపోయిన అక్కడే పనిచేసుకుంటూ ఉన్నాడు. ఈ క్రమంలో జూన్ 16న అక్కడి పోలీసులు పట్టుకొని జైలుకు తరలించగా జూన్ 25న గుండెపోటు రావడంతో అక్కడే హాస్పిటల్లో చేర్పించారు. వెంకటేశ్వర్లు చికిత్స పొందుతూ అదే రోజు మృతి చెందాడు. అక్కడున్న బంధువుల ద్వారా విషయం కుటుంబ సభ్యులకు తెలవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్ రెడ్డి లు స్పందించి తన భర్త డెడ్ బాడీని త్వరగా స్వదేశానికి రప్పించేలా చూడాలని వేడుకుంటున్నారు. మృతునికి భార్య పుష్పలత, ఇద్దరు కుమారులు మనోజ్, అజయ్ లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ముగ్గురి మృతికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మండలం అనుపురం గ్రామ శివారులో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ జిల్లాకు చెందిన కొంత మంది వ్యవసాయ వలస కూలీలను కొదరుపాక గ్రామానికి చెందిన గంగాధర్ అనిల్ తన టాటా ఆటో ట్రాలీ (ఎపి 01 ఎక్స్ 9735)లో వరి నాటు పనుల నిమిత్తం తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి తీసుకెళ్లి, సాయంత్రం తిరిగి కొదురుపాక గ్రామానికి తీసుకు వస్తుండగా, అనుపురం గ్రామ శివారులో వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు (టిఎస్ 23 టి 4700)ను డ్రైవర్ మాలోత్ నరాన్ అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడిపి ఆటో ట్రాలీని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటో ట్రాలీ బోల్తా పడటంతో చంద్రాపూర్ జిల్లాకు చెందిన అతుల్ వాసుదేవ్ సోనులే (35) తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలో మృతి చెందాడు. అదేవిధంగా ట్రాలీలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు రంజు (48), అర్చన (37)లు వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మిగతా కూలీలు, ఆటో డ్రైవర్ గంగాధర్ అనిల్‌లను 108 అంబులెన్స్ ద్వారా సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి, వేములవాడ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ మాలోత్ నరాన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లా ప్రజలు వాహనాలను నిర్దేశిత వేగంతో, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తగా నడపాలని, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల అమాయకుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పోలీసులు సూచించారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

సారంగాపూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన ఉల్లి మల్లేష్(38) అనే గీత కార్మికుడు శుక్రవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న సమయంలో ప్రమాదవశాత్తు పై నుంచి కిందపడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ ఘటనను గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం బాధితుడిని మెరుగైన వైద్యం కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం మల్లేష్ చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఏఐ, డిజిటల్ లెర్నింగ్ తరగతుల ప్రారంభం

రామడుగు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఖిఅన్న అక్క మెంటార్షిప్ టీచింగ్ ఇంటర్నిప్ కార్యక్రమం లో భాగంగా రామడుగు మండల కేంద్రంలోని ఆదర్శ, కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలిచాల, గట్టు భూత్కూర్ పాఠశాలలోని విద్యార్థులకు ఎస్సారార్ ప్రభుత్వ అటనామస్ కళాశాల కామర్స్ విద్యార్థులు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ తరగతులను ప్రారంభించారు. కళాశాల అన్న అక్క మెంటార్షిప్ కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ ఎం మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి రంగాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావితం చేస్తుందని, భవిష్యత్తు అంతా ఏఐదేనని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అధునాతన సాంకేతిక ప్రపంచానికి సిద్ధం



చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం అన్న అక్క మెంటార్షిప్ అని ఉద్ఘాటించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ అండ్ అప్లికేషన్స్, కోడింగ్, పైతాన్ లాంగ్వేజ్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ వంటి అంశాలపై పాఠాలు బోధించడం మంచి పరిణామం అని తెలిపారు. ఈ సందర్భంగా బీకాం, బీబీఏ విద్యార్థులను ఎస్ఆర్ఆర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి రాజయ్య, ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఏ మనోజ్ కుమార్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ పి కవిత, వెలిచాల, గట్టు బూత్కూర్ ప్రధానోపాధ్యాయులు రాజరాజేశ్వరి, వెంకట సత్య ప్రకాష్, సమన్వయకర్తలు డాక్టర్ కే అర్జున్, ఎం శిరీష, బి నర్మద, రాజు, శిరీష , విక్టోరియా రాణి, రిప్లిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కొండగట్టు లో బాలల హక్కులు చట్టాల పై అవగాహన

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని కొండగట్టు లోని పెద్దమ్మల కాలనీ లో శుక్రవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, బడి బయట ఉన్న పిల్లల పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి సురేష్ మాట్లాడుతూ బాలల హక్కులు చట్టాల గురించి వివరిస్తూ పిల్లల భవిష్యత్తు వారి యొక్క విద్య పైన ఆధారపడి ఉంటుందని పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలలోనే ఉండాలని అన్నారు ,పిల్లలకు మంచి విద్యను అందించడానికి తల్లిదండ్రు కృషి చేయాలని ఇందుకు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు,బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్షి ,్మ,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని, అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ కు అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం 112, మహిళల కోసం 181 సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మల్యాల హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కడారి శ్రావణ్, కానిస్టేబుల్ మహేందర్, శ్రీకాంత్ జనార్ధన్, అంగన్వాడీ టీచర్స్ మమత పద్మ పాల్గొన్నారు,

ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన

చిన్నగూడూర్,జూలై 10,ప్రభాత వార్త :

చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి పంచాయతీ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో రైతులకు వర్షాభావ పరిస్థితులలో సాగు చేయవలసిన పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు అయ్యే ఆరుతడి పంటలు పెసర, మినుములు, కందులు, బొబ్బరలు, జొన్నలు, చిరుధాన్యాలు ఎంచుకోవాలి సూచించాడు. రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని పంటల సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల ఏఈ నాగమణి, పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వరి రైతులు పాల్గొన్నారు.

100 పడకల ఆసుపత్రి పై మాజీ ఎమ్మెల్యే డ్రామాలు

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి పరుగులు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

24 గంటలు ప్రజలకు అందుబాటులో

ఖండించిన మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:

వందపడకల 100 పడకల ఆసుపత్రి నిర్మాణంపై క్రెడిట్ కొట్టేయడానికి మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్ వచ్చి డ్రామాలు ఆడుతున్నారని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో శాంక్షన్ పేపర్లు తప్ప ఒక్క పనీ జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అన్ని పనులు అభివృద్ధి పథంలో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సత్యం చొరవతో వేగంగా పనులు..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో 37 కోట్ల 50 లక్షల నిధులతో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన ఎలక్ట్రికల్ వైరింగ్, ఫర్నీచర్ పనులు కూడా పూర్తి చేసి ఇంకో రెండు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.24 గంటలు ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్న 24 గంటలు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని పనులను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఆయన కృషితోనే చొప్పదండిలో ఆరోగ్య, విద్య, రైతు సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని అన్నారు.కుట్రపూరిత మాటలను తిప్పికొడతాం... కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి చూసి ఓర్వలేక గత ప్రభుత్వ పాలకులు కుట్రపూరితమైన, భయంతో కూడిన మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ అధికారంలోకి రాలేమనే భయంతోనే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు అని విమర్శించారు. ఇలాంటి కుట్రలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని హెచ్చరించారు.గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిటో ప్రజలకు తెలుసన్నారు. ఇప్పుడు మాత్రం ఫోటోలకు పోజులు ఇచ్చి క్రెడిట్ కొట్టేయాలని చూడటం సిగ్గుచేటని అన్నారు. పదేళ్లలో వాళ్ళు చేసిన పనులు సున్నా అని మా ప్రభుత్వం రెండేళ్లలో 90 శాతం పనులు పూర్తి చేసి రెండు నెలలు అందుబాటులోకి తెస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, గుర్రం సుజిత్ రెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేశం, కనుమల్ల రాజశేఖర్, నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్, వడ్లూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





ప్రపంచ జనాభా దినోత్సవం చిత్రాలేఖనం వ్యాసరచన పోటీలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని జడ్పిహెచ్ఎస్ కట్లకుంట పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎ. వైకుంఠం తెలిపారు. ఈ ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు ఎం . రాజశేఖర్, వై .శ్రీధర్, రమాదేవి, గోపికృష్ణ, ఇమామ్, రవీందర్, వైకుంఠం, సంతోష్, సాజిద్ రిహానా,శ్యాంసుందర్ లు పాల్గొన్నారు .

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని కల్లూరు గ్రామంలో కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామంలో జరుగుతున్నటువంటి సర్ ప్రోగ్రాం పరిశీలించి ఒక్క ఓటు సైతం రద్దు కాకుండా చూసుకోవాలని సూచించారు. మండల నాయకులు దారెశెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ రాకేష్, గంగాధర్, ముఖేష్, పవన్, సుస్మిత, లావణ్య, ఇంద్ర, కల్లూరు యువసేన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై 143, 145వ బూత్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కోరుట్ల పట్టణ 143 145వ బూత్ 13వ వార్డు డాక్టర్ రాంచంద్రర్ ఇంటి దగ్గర గల అంగన్వాడీ సెంటర్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంతగంగాధర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ పారాల డిజిటలైజేషన్ 100శాతం పూర్తి అయ్యే విధంగా బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఓ లకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ పారాలను డిజిటలైజేషన్ అయ్యే విధంగా బూతు స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఓ లకు ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలన్నారు. ఎన్యుమరేషన్ పారాలు 100 శాతం డిజిటలైజేషన్ అయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకులు అందించాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించబడకుండా చూడాలని, ప్రజలకు ఏ అనుమానాలు ఉన్న ఫారాలు నింపడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే బూతు స్థాయి నాయకుల వద్దకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 143 వ బూత్ బిఎల్ఓ ఓలెపు రాజేష్, 145వ బూత్ బిఎల్ఓ కొండ్ర నరహరి, వార్డు ఆఫీసర్, అంగన్వాడీ, ఆర్పీ, ఆశాలు, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఎస్ఐఆర్ డిజిటలీకరణ గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూలై 10, ప్రభాతవార్త:

జిల్లాలో ఎస్ఐఆర్ డిజిటలీకరణ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టర్ లోకేశ్వరం, నర్సాపూర్ (జి), నిర్మల్ అర్బన్ మండలాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా లోకేశ్వరం మండలం హవర్గా గ్రామానికి వెళ్లిన కలెక్టర్ అక్కడి డిజిటలైజేషన్ తీరును పరిశీలించారు. ఆన్‌లైన్ యాప్‌లో నమోదైన వివరాలను చెక్ చేశారు. రోజువారీగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు క్రియాశీలంగా పాల్గొనాలని కోరారు.అనంతరం నర్సాపూర్ (జి) మండలానికి వెళ్లి అక్కడి పురోగతిని సమీక్షించారు. మండలంలోని మొత్తం ఓటర్ల సంఖ్య, పంపిణీ చేసిన ఫారములు, ఇప్పటివరకు సేకరించిన ఫారములు, పూర్తయిన ఆన్‌లైన్ నమోదు వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, సూపర్వైజర్లు ప్రతి రోజు



ప్రక్రియను నిరంతరం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓటర్ల ఇళ్లకు వెళ్లి వారు ఫారం పూర్తి చేస్తున్న తీరును అడిగి తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు.చివరగా నిర్మల్ పట్టణంలోని బర్కత్‌పురా ప్రాంతంలో ఎస్ఐఆర్ పనులను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సహాయం అందించాలని, ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్లు సూర్యారావు, లక్ష్మణ్, రాజు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, హవర్గా సర్పంచ్ భుజంగరావు, కౌన్సిలర్లు ఇర్ఫాన్, జాకీర్, మొహమ్మద్ రఫీతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ ప్రాణాలు కాపాడిన సతీష్ కుమార్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విధి నిర్వహణలో అప్రమత్తతతో మహిళ ప్రాణాలను కాపాడిన హోంగార్డు సతీష్ కుమార్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారుకలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తూ అప్రమత్తంగా స్పందించి ఓ మహిళ ప్రాణాలను కాపాడిన హోంగార్డు కొత్తపల్లి సతీష్ కుమార్ (హెచ్ జి1076) ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అభినందించారు.నిన్న జగిత్యాల కలెక్టరేట్ ఆవరణలో ఓ మహిళ పురుగుమందు తాగేందుకు ప్రయత్నించగా, అక్కడే విధుల్లో ఉన్న హోంగార్డు సతీష్ కుమార్ వెంటనే అప్రమత్తమై ఆమె చేతిలోని పురుగుమందు సీసాను లాక్కొని, ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్నారు. అనంతరం పురుగుమందు సీసాను జగిత్యాల టౌన్ పోలీసులకు అప్పగించి, మహిళను సురక్షి తంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మాట్లాడుతూ, విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, మానవత్వంతో స్పందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని అన్నారు. హోంగార్డు సతీష్ కుమార్ వేగంగా స్పందించి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడడం అభినందనీయమని కొనియాడారు. అలాగే, ఆత్మహత్య ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని , జీవితంలో ఎలాంటి కష్టాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిడులు ఎదురైనా ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని, సమస్యలను కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సంబంధిత అధికారులతో పంచుకొని ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. ప్రాణం అమూల్యమైనదని, ఒక క్షణిక ఆవేశంలో తీసుకునే నిర్ణయం కుటుంబ సభ్యులకు జీవితాంతం తీరని వేదన మిగులుస్తుందని అన్నారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ

మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం, బీఎల్‌వోలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మరో సమావేశం నిర్వహించి, ఎస్ఐఆర్ దరఖాస్తుల నింపుదలకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఓటర్లు తమ వివరాలను సులభంగా నమోదు చేసుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంఈఓ రాజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న పెద్దపట్నం... అగ్నిగుండ బ్రహ్మోత్సవాలు

12,13న భక్తులకు దేవస్థాన కమిటీ ఆహ్వానం

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో జూలై 12, 13 తేదీల్లో నిర్వహించనున్న పెద్దపట్నం- అగ్నిగుండ బ్రహ్మోత్స వాలకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మహోత్స వాలను పురస్కరించుకుని రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు, వేదపారాయణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అగ్నిగుండ మహోత్స వాన్ని వైభవంగా నిర్వహించనున్నారు.జూలై 12న ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండప స్థాపన, శ్రీ వీరభద్రారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం నుంచి పెద్దపట్నం ఊరేగింపు, అగ్నిగుండ ప్రజ్వలన కార్యక్రమాలు జరుగుతాయి.జూలై 13న తెల్లవారుజామున 5 గంటలకు అగ్నిగుండం దాటే మహోత్స వం నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 9 గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహామంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు ఈ బ్రహ్మోత్స వాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి కృపాశీసులు పొందాలని దేవస్థాన కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు, ఒగ్గు పూజారులు భక్తులను కోరారు.

ఓటరు వివరాలు స్వయంగా నమోదు చేసుకునే అవకాశం

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి

పేరు, ఆధార్ వివరాలు ఒకేలా ఉండాలని ఎన్నికల అధికారులు సూచన

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 కార్యక్రమంలో భాగంగా రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్లు తమ గణన వివరాలను ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ తెలంగాణ వ్యాప్తంగా కొనసాగుతోందని వెల్లడించారు.ఓటర్లు ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి 'గణన ఫారం నింపండి' అనే ఎంపిక ద్వారా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని సూచించారు. గణన ఫారంలో నమోదు చేసే పేరు, ఆధార్ కార్డులో ఉన్న పేరుతో పూర్తిగా సరిపోవాలని తెలిపారు. అలాగే ఓటరు గుర్తింపు కార్డుకు మొబైల్ నంబర్ అనుసంధానమై ఉండడం తప్పనిసరని పేర్కొన్నారు.నమోదు చేసిన వివరాలను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన పరిశీలన సౌకర్యం ద్వారా ధ్రువీకరించుకోవచ్చని అధికారులు వివరించారు.ఆన్‌లైన్‌లో గణన ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల వారీగా నియమించిన సహాయ కేంద్రాల ప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఫోన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఈ మేరకు 23 రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), పెద్దపల్లి ఒక ప్రకటనలో వెల్లడించారు

బదిలీపై వెళ్తున్న ఉమామహేశ్వర్‌కు ఆత్మీయ వీడ్కోలు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న రికార్డు అసిస్టెంట్ పొలాస ఉమామహేశ్వర్‌కు శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు వి. పద్మ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, ఉమామహేశ్వర్ 2021 జనవరి 21న పాఠశాలలో విధుల్లో చేరి, 2026 మే 31 వరకు సేవలందించారని తెలిపారు. ఈ కాలంలో పాఠశాల రికార్డులు, పాఠశాల మరియు స్కూల్ కాంప్లెక్స్‌కు సంబంధించిన బిల్లుల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహిస్తూ విధుల పట్ల అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. సహనశీలి, క్రమశిక్షణ కలిగిన ఉద్యోగిగా అందరి ప్రశంసలు పొందారని పేర్కొన్నారు ఉమామహేశ్వర్ స్థానంలో జడ్పీహెచ్ఎస్ పెగడపల్లి నుంచి లాలూ బదిలీపై ఓదెల పాఠశాలలో విధుల్లో చేరినట్లు తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఉమామహేశ్వర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ ఓంకార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

12న జిల్లా అథ్లెటిక్స్ పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గట్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు అండర్14, అండర్16, అండర్18, అండర్20 బాలబాలికలు, అలాగే పురుషులు, మహిళలు విభాగాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.వయో విభాగాలను అనుసరించి 600 మీటర్లు, 800 మీటర్లు, 1000 మీటర్లు, 1500 మీటర్లు, 2 కి.మీ., 3 కి.మీ., 5 కి.మీ., 10 కి.మీ. పరుగులు, ట్రయాథ్లాన్ (ఏ, బీ, సీ) విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు.పోటీల్లో పాల్గొనదలిచిన క్రీడాకారులు వయస్సు నిర్ధారణ పత్రాలతో హాజరుకావాలని, ప్రతి ఈవెంట్‌కు రూ.100 ప్రవేశ రుసుము చెల్లించాలని నిర్వాహకులు సూచించారు. పూర్తి వివరాలకు 9618336976 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవు

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:



పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరి చేరవని ప్రభుత్వ డాక్టర్ శ్రీ చందన అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరి బాలిక పాఠశాలలో మరుగుదొడ్లు, వంటగది, చుట్టూ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ శ్రీచందనమాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్లో డెంగ్యూ, డయేరియా, మలేరియా తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. తినే ఆహారం వేడిగా ఉన్నప్పుడే తాగే నీరు కూడా శుద్ధిగా ఉన్నప్పుడే తీసుకోవాలి అన్నారు. జ్వరం ఇతర ఏమైనా బాలికలకు సమస్యలు వస్తే కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి వచ్చి వైద్యంచేయించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ శ్రీదేవి, హెల్త్ సూపర్వైజర్ నీరజ, ఏఎన్ఎంలు సరోజన, రజిత పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు.పట్టణంలోని సాయిరాం కాలనీలో డ్రై డే కార్యక్రమాలు,జ్వర సర్వేను శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక చర్యలను పర్యవేక్షించేందుకు డూప్యూటీ డీఎంహెచ్ఓ డా. జైపాల్ రెడ్డి, పీవో,ఎన్వీబిడిసిపి డా. అర్చన లు క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా అధికారులు సాయిరాం కాలనీలో ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న జ్వర సర్వేను పరిశీలించి,ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని నమోదు చేస్తున్న విధానం,జ్వర లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించడం, అవసరమైన పరీక్షల కోసం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు పంపించడం,చికిత్స అందేలా తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.అలాగే డ్రై డే కార్యక్రమాల అమలును పరిశీలిస్తూ ఇంటి పరిసరాల్లో,ఖాళీ స్థలాల్లో, కూలర్లు,నీటి ట్యాంకులు, పూల కుండీలు,కొబ్బరి చిప్పలు,పాత టైర్లు,వాడని పాత్రలు వంటి ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.అనంతరం డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..వర్షాకాలంలో డెంగ్యూ,చికున్‌గున్యా,మలేరియా,దోమల ద్వారా వ్యాపించే వ్యాధులతో పాటు వైరల్ జ్వరాలు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.జ్వరం వచ్చిన వెంటనే స్వయంగా మందులు వాడకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, ఆరోగ్య సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.పీవో డా. అర్చన మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎం లు క్షేత్రస్థాయిలో సర్వేను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రతి జ్వర కేసును సకాలంలో గుర్తించి నమోదు చేయాలని,అనుమానిత డెంగ్యూ,మలేరియా లక్షణాలు ఉన్న వారిని వెంటనే పరీక్షలకు పంపించాలని సూచించారు. ప్రజలకు దోమల నివారణ చర్యలు,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల శుభ్రతపై నిరంతరం అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ తనిఖీ సందర్భంగా ఫీల్డ్ కార్యకలాపాలను సమీక్షించిన అధికారులు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు అవసరమైన సూచనలు,సలహాలు అందించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు జ్వర సర్వే, డ్రై డే కార్యక్రమాలు నాణ్యతతో నిర్వహించాలని ఆదేశించారు. ఈకార్య క్రమంలో వైద్యాధికారి డా. వొంటెల వాణి,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

గోదావరి నదిపై సైడ్ వాల్ ఏర్పాటు చేయొద్దు

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : గంగనాల ప్రాజెక్టుకు సాగునీరు అందకుండా చేసే ఎలాంటి చర్యలనైనా వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులను కోరారు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారులో గోదావరి నదిపై ఉన్న గంగనాల ప్రాజెక్టుకు నీరు వచ్చే మార్గాన్ని అడ్డుకునే విధంగా సదర్మాట్ బ్యారేజీ కింద పొర్రు మత్తడి వద్ద సైడ్ వాల్ నిర్మాణానికి అధికారులు అనుమతులు ఇచ్చిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం సంబంధిత ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంగనాల ప్రాజెక్టు కింద సాగు చేస్తున్న వేలాది మంది రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా సైడ్ వాల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే గంగనాల ప్రాజెక్టుకు నీరు చేరే సహజ ప్రవాహం దెబ్బతిని దాదాపు నాలుగు వేల ఎకరాల ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వేములకుర్తి, యామాపూర్, ఫకీర్‌కొండాపూర్, నడికూడ, మొగిలిపేట, ఓబులాపూర్, సంగెం శ్రీరాంపూర్, దామరాజ్‌పల్లి, వాల్గొండ తదితర గ్రామాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. చెక్కలగండి వద్ద నుంచి వచ్చే నీరు సృజాపూర్-సదర్మాట్ వైపు మళ్లిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, దీంతో గంగనాల ప్రాజెక్టు తీవ్రంగా ప్రభావితమవుతుందని పేర్కొన్నారు. సదర్మాట్ బ్యారేజీ రెండు జిల్లాల రైతులకు ఉపయోగపడే లక్ష్యంతో నిర్మించబడిందని, ఒక ప్రాంతానికి మేలు చేసే పేరుతో మరో ప్రాంత రైతుల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల జీవనాధారాన్ని దెబ్బతీసే ఈ సైడ్ వాల్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, ఇప్పటికే ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని అధికారులను కోరారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఏఈ అనిత, సదర్మాట్ బ్యారేజీ ఈఈ అనిల్, డీఈ సురేందర్, ఏఈ నవీన్ కుమార్‌లతో ఎమ్మెల్యే చర్చించి, గంగనాల ప్రాజెక్టు కింద ఉన్న రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగనాల ఆయకట్టు పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై ఆందోళనలు నిర్వహించండి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రఘునాథ్ రావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం ఆందోళనలు నిర్వహిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రఘునాథ్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మెట్‌పల్లి పట్టణం లోని నరేందర్ రెడ్డి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వ హించిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునాథ్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు, రైతులు, యువతతో పాటు సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పనిచేయాలని సూచించారు. స్థానిక సమస్యలను గుర్తించి ప్రజల తరఫున పోరాటాలు నిర్వహించడం ద్వారా పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలపరచాలని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. అలాగే ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, భోగ శ్రావణి, పూదరి అరుణ, జిల్లా ఇన్‌చార్జి గడ్డం శ్రీనివాస్, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా సురేష్ రెడ్డి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన కాటిపెల్లి సురేష్ రెడ్డి ని నియమించి నట్లు బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ తరపున రైతులకు అండగా ఉంటూ, రైతు సమస్యల పట్ల కృషి చేస్తామని పేర్కొన్నారు.తన నియామకానికి కృషి చేసిన బిజెపి జిల్లా,మండల అధ్యక్షులు యాదగిరి బాబు, రాజపాల్ రెడ్డి లకు సురేష్ కృతజ్ఞతలు తెలియచేసారు.

బిజెపి మండల మోర్చా అధ్యక్షుల నియామకం

బిజెపి మండల అధ్యక్షులు రాజపాల్ రెడ్డి.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు ఆదేశాల మేరకు మెటుపల్లి మండల మోర్చా అధ్యక్షులను నియమించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని వెల్లుల్ల గ్రామంలో శుక్రవారం జరిగిన బిజెపి నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు రాజపాల్ రెడ్డి మోర్చా అధ్యక్షులకు నియామక పత్రాలు అందచేయడం జరిగింది.ఇందులో భాగంగా భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షుడిగా చిలివేరి మల్లేష్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా కాటిపెల్లి సురేష్ రెడ్డి,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా గుండాని విజయ లక్ష్మి,ఓ.బి.సి. మోర్చా నుండల అధ్యక్షుడిగా చిలివేరి రవీంధర్,ఎస్.సి. మోర్చా మండల అధ్యక్షుడిగా పులి సంజీవ్,ఎస్.టి. మోర్చా మండల అధ్యక్షుడిగా హపావత్ రాజు లను నియమించినట్లు,ఈనియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు బత్తిని శంకర్ గౌడ్,మారు జనార్దన్ రెడ్డి,మెడిచెలిమెల రవి,తదితరులు పాల్గొన్నారు.

హైకోర్ట్ రిజిస్ట్రార్ ని కలిసిన న్యాయవాదులు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త: మెట్ పల్లి కోర్టు ఆవరణలో నూతనంగా ఐదు కోర్టుల భవన నిర్మాణం కోసం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ యస్. గోవర్ధన్ రెడ్డిని శుక్రవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైదరాబాద్ లో కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి మాట్లాడుతూ..ప్రస్తుత మెట్ పల్లి కోర్టు బిల్డింగ్ శితిలావస్థకి చేరుకున్నందున, దాని స్థానంలో నూతన కోర్టు భవనం నిర్మించాలని వినతిపత్రం అందించామన్నారు. అలాగే రాబోవు నూతన కోర్టుల కోసం, బార్ అసోసియేషన్ గది, మండల్ లీగల్ సర్వీసెస్ కార్యాలయం, మీడియాషన్ సెంటర్, క్లయింట్స్ వెయిటింగ్ గది కోసం కొత్త గదుల్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం కోర్టుకి ఆనుకుని ఉన్నా 38 గుంటల ఖాళీ ఎస్సారెస్పి స్థలం కూడా కోర్టుకి కేటాయించేలా కృషి చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. అనంతరం బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నర్సింహారెడ్డి, లా సెక్రటరీ పాపిరెడ్డి లని కలసి కోర్టు, న్యాయవాదుల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన బార్ కౌన్సిల్ సభ్యులు అనంత సేన రెడ్డి,హైకోర్టు న్యాయవాదులు అల్లూరి దివాకర్ రెడ్డి,ఎ. వినయ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్,చెర్లపల్లి ఆనంద్ గౌడ్,ఒజ్జెల శ్రీనివాస్, బిగుల్లా శంకర్,తదితరులు ఉన్నారు.

ఆపరేషన్ ముస్కాన్ విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

అదనపు ఎస్పీ చంద్రయ్య

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఆపరేషన్ ముస్కాన్ విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యలయంలో ఆపరేషన్ ముస్కాన్ టీమ్ సభ్యులు అన్ని శాఖల అధికారులతో అదనపు ఎస్పీ చంద్ర సమీక్ష సమావేశం నిర్వహించరు.ఈసందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లాలోని పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, బాల కార్మికులు లేదా తప్పిపోయిన బాలలను గుర్తించి, వారికి తగిన రక్షణ కల్పించి వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వద్దకు చేర్చే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం పోలీసు శాఖతో పాటు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పకడ్బందీగా పనిచేయాలని, ప్రతి తనిఖీని ప్రణాళికాబద్ధంగా నిర్వహించి బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. జులై 1 నుండి 31 వరకు



పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా గడిచిన 10 రోజులలో 37 మంది పిల్లలని గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని,18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 13 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డి డబ్ల్యు ఓ లక్ష్మీరాజం, ఎస్ ఐ లు ప్రేమనందం, లాక్పతి, వివిధ శాఖ ల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు మెరుగైన వైద్యం, పరిహారం అందించాలి

రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

అనుపురం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహారాష్ట్ర కూలీలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. వలస కూలీల కుటుంబాల్లో ఈ ప్రమాదం తీవ్ర విషాదం నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో



మృతి చెందిన, గాయ పడిన కూలీల కుటుం బాలకు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధి తులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, దుమాల శ్రీకాంత్, ఉడుముల యాదగిరి, మెరుగు శ్రీనివాస్, సూరం వినయ్, వడ్నాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట కాంగ్రెస్ లో వర్గ పోరు

కేకే జన్మదిన వేడుకలతో బయటపడ్డ విభేదాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:గంభీరావుపేట మండలంలోని కాంగ్రెస్ లో వర్గ పోరు మొదలైంది. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలతో విభేదాలు బయటపడ్డాయి. మండలంలోని ఒక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాత్రమే జన్మదిన వేడుకలు నిర్వహించగా, ఇటీవల నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు చెందిన వర్గ నాయకులు వేడుకలకు దూరంగా ఉన్నారు. నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన వైయస్సార్ జన్మదిన వేడుకలకు మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు దూరంగా ఉండి, కేకే వర్గానికి చెందిన నాయకులు కేకే జన్మదిన వేడుకలు వేడుకలు నిర్వహించడం అంతర్గతంగా ఉన్న విభేదాలు బహిర్గతమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి లేని నుండి మొదలుకొని పార్టీ అధికారంలోకి వచ్చిన నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడుగా హమీద్ కొనసాగుతూ వచ్చారు. వారి స్థానంలో నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నిమ్మల తిరుపతి గౌడ్ ను పార్టీ అధిష్టానం ఇటీవల నియమించడం మండలంలోని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు మింగుడు పడటం లేదు. దీంతో ఎవరికి వారు పార్టీ కార్యక్రమాలకు దూరమవుతున్నారు. పార్టీలో పదవులు ఎవరికి శాశ్వతం కాదని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనక పోవడ పై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అనధికారం నుండి మొదలుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో మండల స్థాయి నాయకులు మండలంలోని కొంతమందిని మొదటినుండి కలుపుకొని పోకపోవడం నాయకుల మధ్య వర్గ విభేదాలు తలెత్తినట్లుగా తెలుస్తుంది. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష నియామక అనంతరం మండల కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలపై కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

ఘనంగా కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ కొండమ్ రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు కణమేని చక్రధర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున యూత్ నూతన కమిటీ ఎన్నిక

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. నూతన అధ్యక్షుడుగా ఒగ్గు కనకయ్య, ఉపాధ్యక్షుడిగా అమరగొండ కృష్ణ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి గా బండి మధు,కోశాధికారి గా అమగొండ ప్రభుదాస్,కార్యదర్శిగా ఏనుగుల మహేష్,కార్యదర్శి గా అమరగొండ రాజేష్,సలహాదారులుగా బండి కృష్ణ, బాబు,పెంటల అభిశాంత్,ఒగ్గు దేవయ్య లు నియామకమయ్యారు.ఈ సందర్భంగా నూతన



కమిటీ మాట్లాడుతూ మల్లి కార్జున యూత్ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఘనంగా కేకే మహేందర్ రెడ్డి బర్త్డే వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి బర్త్డే వేడుకలను మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేకే నిండు,నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న గొప్ప నాయకుడు కేకే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు,మాజీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,మండల నాయకులు లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,నేరెళ్ల నరసింగం గౌడ్, బైరేనేని రాము,కటకం రాజు,కొత్త రవీందర్,జూపల్లి రాజేశ్వరరావు,చేన్నమనేని ప్రశాంత్,మిరాల శ్రీనివాస్ యాదవ్,పొన్నం లక్ష్మణ్, ఎగుర్ల ప్రశాంత్,చిట్యాల వెంకన్న,సుద్దాల శ్రీనివాస్ గౌడ్,మిరల శ్రీనివాస్ యాదవ్,జలంధర్ రెడ్డి,భరత్, చోటు,బాబోలి,ఇక్బాల్,గట్టు లింగారెడ్డి,సుద్దాల కర్ణాకర్,శ్రీశైలం,చందు, తిరుపతి రెడ్డి,భాను సర్పంచులు మోర లక్ష్మీరాజం,సాగర్,సామల గణేష్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



సిరిసిల్ల వార్త

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలో విద్యాసంస్థల బంద్ శుక్రవారం విజయవంతం అయ్యింది.ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిరక్ష ్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడిచిన విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం బాధాకరం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, మరియు నాయకులు చరణ్,కార్తీక్,మహేష్ రాజు,అనిల్,ఈశ్వర్,జానీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేకే జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జిల్లా నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వ హన్మాండ్లు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేకే జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసలు సిసలైన తెలంగాణ వాది ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తూ సాదాసీదా జీవితం గడిపే వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అని అన్నారు, కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజనర్సింహారెడ్డి, గంగి స్వామి, చేకూరి మహేష్, బలరాం రెడ్డి, అంజా గౌడ్, ఎలుక రాజు, నర్సింలు, శెట్టి రవి, అంజిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, పోచయ్య, నాంపల్లి, శ్రీనివాస్, లక్ష్మణ్ , శంకర్, అజం, లక్ష్మణరావు, భగవంతు రావు, భాస్కర్ నాయక్, రాజయ్య, వెంకటి, బాల్ రెడ్డి లతోపాటు పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేకే బర్త్డే సందర్భంగా మొక్కలు నాటిన ఏఎంసీ డైరెక్టర్

తంగళ్ళపల్లిప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరశురాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పెన్నులు పంపిణీ చేసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి నిండు,నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పర్శరాములు,ఎల్కపల్లి శ్రీనివాస్,పోతరాజు దేవయ్య,తోట్ల మహేందర్,అబ్బు రాజు,పోతారాజు దేవయ్య,ఎగుర్ల మల్లయ్య,చింతల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు ఆధునిక విద్యా బోధనలు అలవర్చుకోవాలి

అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించుకొని ఉపాధ్యాయులు ఉత్తమమైనటువంటి విద్యార్థులను ఉత్తమ ఫలితాలు దిశగా బోధన జరపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా అన్నారు స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాలలో గత మూడు రోజులుగా నడుస్తున్న జిల్లాస్థాయి ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల నుండి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్చినందుకు ఉపాధ్యాయులను వారు అభినందించారు మూసి వేయబడిన పాఠశాలలను పున ప్రారంభించినందుకు అభినందించారు తరగతి గది బోధనతోపాటు ఐబటి ఫౌండేషన్ పిల్లలను పెంపొందించేలా బోధనలు జరపాలని దీనికి ఖాన్ అకాడమీ మరియు శిక్ష కో పైలట్ తెలంగాణ డాట్ కం వెబ్సైట్ ద్వారా పాఠ్యప్రణాలు రూపొందించడం విద్యార్థులకు ప్రశ్నాపత్రం మరియు అసైన్మెంట్ ఇస్తూ వారిని నిష్ణాతులు గా తయారుచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీ అధికారి చంద్రశేఖర్ రెడ్డి రిసోర్స్ పర్సన్స్ పరమేశ్వర్ రాజ్ కుమార్ జగదీశ్వర్ లక్ష్మణ్ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు వూటూరి హరీష్ తపస్సు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వీర్లమల వెంకట్ రమణారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు లక్ష్మీపూర్ సొసైటీ కృతజ్ఞతలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో మొక్కజొన్న రైతుల వినతి మేరకు సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేసి,మక్కల కొనుగోళ్లకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని లక్ష్మీపూర్ సహకార సంఘం సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా తక్షణమే స్పందించి అండగా నిలిచినందుకు వారు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా రికార్డు స్థాయిలో మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడం జరిగిందని, రైతులకు సంబంధించిన నిధులు కూడా ఇప్పటికే వారి ఖాతాల్లో జమ అయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి రైతు పక్షపాతి అని,కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను విడుదల చేసిందని గుర్తుచేశారు.రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు లాంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా రైతులకు సాగు అంశాలపై మెళకువలు,వ్యవసాయంలో నూతన సాంకేతికతపై అవగాహన కల్పించి ఎంతో మేలు చేకూర్చామన్నారు.రాష్ట్రంలో జిల్లా వారీగా ఉత్తమ రైతులను గుర్తించి ప్రభుత్వం సత్కరించిందని తెలిపారు.రానున్న రోజుల్లో రైతులు సన్న వడ్ల సాగుకు ముందుకు రావాలని, అలాగే ఎల్ నినోళి ప్రభావం పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.రైతుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెళ్ళి గంగారెడ్డి,ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు తిరుపతిరెడ్డి,ఉప సర్పంచ్ సత్తిరెడ్డి,మాజీ సర్పంచ్ చెరుకు జాన్,సొసైటీ వైస్ చైర్మన్ గర్వందుల చిన్న గంగయ్య,మాజీ ఆత్మ చైర్మన్ ఏలేటి రాజిరెడ్డి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ పూరిపాటి రాజిరెడ్డితో పాటు పలువురు సొసైటీ సభ్యులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలు ఆర్థిక అక్షరాస్యత సాధించాలి

సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.నర్సింహాస్వామి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక ప్రణాళికపై అవగాహన పెంచుకోవాలని,సంపూర్ణ ఆర్థిక అక్షరాస్యత సాధించేలా కృషి చేయాలని రాష్ట్ర సెర్ప్ బ్యాంక్ లింకేజి ప్రాజెక్టు మేనేజర్ పి.నర్సింహాస్వామి పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని ఆర్‌సెటి శిక్షణ కేంద్రంలో ఎఫ్.ఎల్.సీఆర్‌పీలకు నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తి స్థాయిలో స్వశక్తి సంఘాల సభ్యులకు ఆర్థిక ప్రణాళికపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఫైనాన్స్ ఆర్థిక అక్షరాస్యత సీఆర్‌పీలపై ఉందన్నారు.సెర్ప్ ఆధ్వర్యంలో గ్రామాల్లో డిజిటల్ విధానాల ద్వారా సంఘాల సభ్యులు పొదుపులు చేయడం,అప్పులు చెల్లించడం, ఆర్థిక ప్రణాళికలు ఎలా రూపొందించుకో వాలనే అంశాలపై కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘాలలో పూర్తి పారదర్శకతను పెంపొందిస్తూ సుస్థిరత సాధించేలా చూడటమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమం కోసం ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున సీఆర్‌పీలను నియమించినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాంక్ లింకేజి డీపీఎం ఎస్. రమేష్,ఆర్‌సెటి డైరెక్టర్ బాపు,జిల్లా ఐబీ ఏపీఎం వి.గంగాధర్,ఎస్‌ఆర్‌పీలు భారతి,సౌమ్య, సిబ్బంది శ్రీధర్,అలాగే 11 మండలాల సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

ఈ.వీ.ఎం గోదాము తనిఖీ

భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను

పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సాధారణ తనిఖీ లో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షి ంచాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ మరియ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

పరామర్శించిన టి.జీవన్ రెడ్డి

సారంగాపూర్, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన ఉల్లి మల్లేష్ (38) అనే గీత కార్మికుడు శుక్రవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న సమయంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి కిందపడడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఉల్లి మల్లేష్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



వసతులను వినియోగించుకుని వృద్ధిలోకి రావాలి

ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని విద్యార్థులు వృద్ధిని సాధించాలని ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ అన్నారు. జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులతో నిర్వహించిన సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెరగడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మధ్యాహ్న భోజన పథకం తో పాటు యూనిఫామ్స్, షూస్ అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందని అన్నారు. గత విద్యా సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించిన బాలికల కళాశాల విద్యార్థినులను ఈ సందర్భంగా నోడల్ అధికారి అభినందించారు. అనంతరం బాలికల కళాశాల అధ్యాపకులు మరియు ఎస్ కె ఎన్ ఆర్ జూనియర్ కళాశాల అధ్యాపకులతో నారాయణ వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. కళాశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులందరూ ప్రతిరోజూ తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని బోధనను సులభతరం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు ఆలియా మక్సుద్, నాగభూషణం, అధ్యాపకులు పాల్గొన్నారు.

హిందూ సంస్కృతి పరిరక్షణకు సర్పంచ్ తోట శ్రీనివాస్ అండ

వినాయక మండపానికి 50 వేల రూపాయలు భారీ ఆర్థిక సహాయం

బీర్‌పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కమ్మునూరు గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ గారు గ్రామంలో దైవ కార్యక్రమాలలో చురుగ్గా పాలు పంచు కుంటూ, హిందూ సంస్కృతిని ప్రోత్సహించడంలో ముందంజలో నిలిచారు. గ్రామంలో వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహించేందుకు ముందుకు వచ్చిన దగడు యూత్ సభ్యులకు సర్పంచ్ తన వంతు బాధ్యతగా యాభై వేల రూపాయల భారీ ఆర్థిక సహాయాన్ని అందజేసి తన ఔదార్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యతకు, భక్తిభావానికి చిహ్నం వినాయక ఉత్సవాలు వినాయక నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ప్రసిద్ధి చెందినవని, ఈ వేడుకలను ఘనంగా జరుపుకోవడం గ్రామ ప్రజలందరి ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. యువతలో చిన్నప్పటి నుంచే భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయనీ పండుగ నిర్వహణ ద్వారా యువతలో కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్మెంట్ నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలు మెరుగవుతాయన్నారు.అందరూ కలిసికట్టుగా పండుగలు జరుపుకోవడం వల్ల గ్రామంలో శాంతి, సామరస్యాలు వెల్లివిరుస్తాయనీ తెలిపారు.రాబోయే వినాయక చవితి ఉత్సవాల కోసం వినాయక మండపం ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక సాయం కావాలని దగడు యూత్ సభ్యులు సర్పంచ్‌ను సంప్రదించగా, ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి ఈ భారీ మొత్తాన్ని అందజేశారు. సర్పంచ్ తోట శ్రీనివాస్ గారి భగవత్ భక్తిని, యువత పట్ల ఆయనకున్న ప్రోత్సాహాన్ని అభినందిస్తూ.. గ్రామంలోని యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఆయనపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన అల్ఫోర్స్ విభావరీ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, నిరంతరం కృషి చేయడంతో లక్ష్యాలను సాధించగలుగుతారని, తల్లిదండ్రులకు ఖ్యాతిని తీసుకురాగలరని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ గార్డెన్స్ లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల "విభావరి" పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఆరంభం నాటి నుండి అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నదని తెలిపారు. విద్యార్థులను ఉత్తమమైన స్థానాలలో స్థిరపరుస్తున్నదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా కష్టపడాలన్నారు. విజయాలను సాధించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అత్యధిక సీట్లు సాధించిందని హర్షం వ్యక్తం చేశారు.202526 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులకు ఘన సత్కారం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా తరగతి గదిలో నేర్చుకున్న టువంటి విషయాలను సమీక్షి ంచుకోవాలన్నారు.అదేవిధంగా తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రణాళికలను రూపొందిస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలకు అధిక అత్యుత్తమ ఫలితాలను నమోదు చేస్తూ చారిధ్యాత్మక అడుగులు అడుగులు వేస్తున్నదన్నారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రద్రశించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అలరింపచేసాయి.కార్యక్రమంలో వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు..



అల్ఫోర్స్ విద్యార్థినిలకు ఓరియంటేషన్ప్రోగ్రామ్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినుల కోసం ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి, ముఖ్య అతిథి డాక్టర్ బి. మధుసూదన్ రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు డిగ్రీని కేవలం సర్టిఫికెట్ కోసం కాకుండా, భవిష్యత్తుకు బలమైన పునాదిగా భావించాలని సూచించారు. క్రమశిక్షణ, నైపుణ్యాలు, విలువలతో కూడిన విద్యే విజయానికి మార్గమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ఐటీ, బ్యాంకింగ్, ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలలో డిగ్రీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, జీవితంలో వ్యక్తిగత, సామాజిక బాధ్యతలను సమతుల్యం చేసుకుంటూ ఎదగాలని సూచించారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ, రోజుకు 34 గంటలు చదువుకు కేటాయించాలన్నారు. సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. సత్ప్రవర్తన, వినయ విధేయతలు, నైపుణ్యాల పెంపుదల ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యా విధానం, ప్లేస్‌మెంట్ అవకాశాలు, పోటీ పరీక్షల శిక్షణ తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



బెదిరింపులకు భయపడవద్దు

మాజీ కార్పొరేటర్ ఎ.వి.రమ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

చిట్ ఫండ్ కంపెనీల రికవరీ పేరుతో సభ్యులను, షూరిటీలను చట్టవిరుద్ధంగా వేధించడం, సరైన నోటీసులు ఇవ్వకుండా ఎగ్జిక్యూషన్ పిటిషన్ ఆదేశాలు, జీతాల అటాచ్‌మెంట్, చరాస్తుల అటాచ్‌మెంట్ వారెంట్లు పొందుతున్నారనే ఆరోపణలపై డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ, కరీంనగర్ వారికి ఫిర్యాదు చేసినట్లు అడ్వకేట్, మాజీ కార్పొరేటర్ ఎ.వి. రమణ ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. అందులో చిట్ ఫండ్ కంపెనీలకు సంబంధించిన కొన్ని ఎగ్జిక్యూషన్ కేసుల్లో సభ్యులు, షూరిటీలకు చట్టం ప్రకారం సరైన నోటీసులు అందించకుండా కోర్టు ఆదేశాలు పొందుతున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించి, నోటీసుల సర్వీస్‌కు సంబంధించిన ఆర్బిఎడి అక్‌నాలెడ్జ్‌మెంట్లు, ప్రాసెస్ సర్వర్ నివేదికలు, సంబంధిత రికార్డులను పరిశీలించి, ఎక్కడైనా విధానపరమైన అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. నోటీసులు సక్రమంగా అందించకుండా ఎవరిపైనా బలవంతపు చర్యలు తీసుకోవడం సహజ న్యాయ సూత్రాలకు, భారత రాజ్యాంగం కల్పించిన న్యాయ హక్కులకు విరుద్ధమని తెలిపారు. ప్రతి సభ్యుడికి, షూరిటీకి తన వాదనను కోర్టు ముందు వినిపించే అవకాశం కల్పించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. చిట్ ఫండ్ సభ్యులు, షూరిటీలు రికవరీ టీంల బెదిరింపులకు భయపడకుండా చట్టబద్ధంగా వారి హక్కులను వినియోగించుకోవాలని రమణ సూచించారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా బెదిరించినా, వేధించినా లేదా నోటీసులు ఇవ్వకుండా బలవంతపు చర్యలకు పాల్పడినా వెంటనే సంబంధిత అధికారులను ఆశ్రయించి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.చిట్ ఫండ్ కంపెనీల అక్రమాలు, రికవరీ టీంల వేధింపుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న సభ్యులు, షూరిటీలు ధైర్యంగా ముందుకు రావాలని కోరారు. అలాంటి బాధితులకు న్యాయపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, వారి హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. చట్టాన్ని అతిక్రమించి వ్యవహరించే వారిపై సంబంధిత అధికారుల ద్వారా చట్టప్రకారం చర్యలు తీసుకునేలా నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

భూముల సర్వే ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి

అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలి-

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

జిల్లాలో చేపడుతున్న భూముల సర్వే, రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సాదా బైనామా–భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రతి అంశంలో అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ ప్రజలకు వేగంగా సేవలు అందించాలన్నారు.శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్డీవోలు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులతో భూముల సర్వే, రీసర్వే, భూభారతి–సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో చేపట్టిన భూముల సర్వే నంబర్లపై రీసర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 70 గ్రామాల్లో భూముల సర్వే నంబర్లపై సర్వే చేపడుతున్నామని, ఇప్పటికే ఏడు గ్రామాల్లో పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా యుద్ధ ప్రాతిపదికన సర్వే నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సుమారు 94,637 ఎకరాల భూముల సర్వే చేపట్టనున్నట్లు పేర్కొన్న కలెక్టర్, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరిని చేరుకోవాలని ఆదేశించారు. అందరికీ ఎనిమరేషన్ దరఖాస్తులు అందేలా చూడాలన్నారు. ప్రతి 10 మంది బీఎల్‌వోలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి, పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షి ంచి, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మోబిన్, కాలీచరణ్,మాధవితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

సైబర్ క్రైమ్ కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ విజయవంతం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ ఆదేశాల మేరకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, స్టేషన్ రైటర్లు, సైబర్ వారియర్లు, ఇతర పోలీసు సిబ్బందికి 4 రోజుల సైబర్ క్రైమ్ పై శిక్షణ విజయవంతంగా ముగిసిందని సైబర్ క్రైమ్ డీఎస్పీ కోత్వాల్ రమేష్ తెలిపారు.ఈ శిక్షణలో ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణులు, సైబర్ నేరాల దర్యాప్తు విధానాలు, సైబర్



చట్టాలు, సాంకేతిక అంశాలు, బాధితులకు సత్వర సేవలు అందించే విధానాలు సైబర్ నేరాలపై అవగాహన వంటి అంశాలపై పోలీసు అధికారులకు సమగ్ర శిక్షణ అందించారు. శిక్షణ ప్రారంభానికి ముందు ప్రీ టెస్ట్ శిక్షణ అనంతరం పోస్ట్ టెస్ట్ నిర్వహించి పాల్గొన్న అధికారుల అవగాహనను అంచనా వేయడంతో పాటు వారి నుంచి ఫీడ్‌బ్యాక్ కూడా సేకరించారు.శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటయిన కార్యక్రమానికి హాజరైన సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రస్తుతం ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, గిఫ్ట్ స్కామ్‌లు, ఎపికె ఫైల్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు , ఇతర సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు .సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడంతో పాటు వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. అలాగే బ్యాంకు ఖాతాలకు సంబంధించిన మోసాలు జరిగిన వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు పోలీసు అధికారుల దర్యాప్తు సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు. ఈ 4 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, పోలీసు అధికారులకు నాణ్యమైన శిక్షణ అందించిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సిపి గౌస్ ఆలం అభినందించారు.

చల్లూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము.....

ప్రాథమిక పాఠశాల.....అంగన్వాడీ కేంద్రాల ను ఎమ్మెల్యే ఆకస్మిక తనికి.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము చల్లూరు గ్రామములో శుక్రవారం పలు పరామర్శలు,సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు.అనంతరం ఆయన గ్రామములో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,ప్రభుత్వ ప్రాథమిక ఉర్దూ పాఠశాల,అంగన్వాడి కేంద్రాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనికి చేశారు. స్థానికులు ఈ ఆరోగ్యకేంద్రములో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదనే ఫిర్యాదు మేరకు,నేను వెంటనే స్పందించి ఆకస్మిక తనికిచేసి వైద్యుడు సంతోష్ ను అడిగి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.ఆస్పత్రిలో ఉండవలసిన సిబ్బందిలో ఆరుగురు డిప్యుటేషన్ వెళ్లగా ,ఒకే వైద్యునితో నిర్వహణ తో రోగులకు సేవలందం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఆరోగ్య వైద్యాధికారి తో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి, డిప్యుటేషన్ సిబ్బందిని రప్పించి,తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరాడు. ఉర్దూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, బోధన అందుతున్న తీరు అంతే కాకుండా పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఎమ్మెల్యే ను ఉపాధ్యాయులు సన్మానించారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాన్ని తనికి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాలకిషన్ రావు,సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి,వైద్యుడు సంతోష్ కుమార్,వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు



ప్రజా క్షేత్రంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మెరుపు తనిఖీ

-- అధికారుల నిర్లక్ష్యం వీడాలి..

. లేదంటే కఠిన చర్యలు తప్పవు...

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న వరుస ఫిర్యాదుల నేపథ్యంలో, శుక్రవారం ఆయన హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణ పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా, మురుగు కాలువల నిర్వహణలో నెలకొన్న అలసత్వంపై మున్సిపల్ కమిషనర్ బి. కిషన్‌ను నిలదీశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని ఆయన కఠినంగా హెచ్చరించారు.

-- వర్షాకాలం ముందు జాగ్రత్తలేవి...?? కమిషనర్‌పై ఆగ్రహం...

మున్సిపల్ కమిషనర్ చాంబర్‌తో పాటు కార్యాలయంలోని వివిధ విభాగాలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. పట్టణంలో పారిశుద్ధ్య పనుల పురోగతిపై ఆరా తీశారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో మున్సిపల్ యంత్రాంగం చూపిస్తున్న నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగు కాలువలు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల వర్షం పడితే పట్టణ ప్రజలు ఇబ్బందులు పడతారని, ఆ పరిస్థితి రాకుండా ఎందుకు చర్యలు తీసుకోలేదని కమిషనర్‌ను ప్రశ్నించారు. ప్రజలకు అత్యవసర సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు, అంతర్గత రహదారుల్లో పేరుకుపోయిన చెత్తను చూసి ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. చెత్త సేకరణను ప్రతిరోజూ క్రమబద్ధంగా నిర్వహించాలని, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. పట్టణాన్ని సమస్యల రహితంగా, ఆరోగ్యవంతంగా ఉంచడమే తన లక్ష్యమని, ఇందుకోసం మున్సిపల్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల నుంచి నిత్యం వస్తున్న ఫిర్యాదులను ఏమాత్రం అలక్ష్యం చేయవద్దని, స్పందించని అధికారుల తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ సిబ్బంది అంతా ఒక సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సూచించారు. సమస్య వచ్చినప్పుడు సాకులు చెప్పడం కాకుండా, పరిష్కార మార్గాలను అన్వేషించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని ఆదేశించారు. హుజూరాబాద్ పట్టణ అభివృద్ధికి నిధుల కొరత లేదని, కేవలం అధికారుల చిత్తశుద్ధి మాత్రమే అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఎక్కడైనా లోపాలు జరిగితే ఇకపై నిరంతరం తన పర్యవేక్షణ ఉంటుందని, బాధ్యతారాహిత్యాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు గందె శ్రీనివాస్, కేసిరెడ్డి లావణ్య, ప్రతాప తార, ప్రతాప మంజుల, బండ సింధుజ, నస్రీన్, బండ నరేష్‌లతో పాటు మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, నాయకులు తిరుమల్ రెడ్డి, గఫార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





14వ వార్డులో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మొక్కలు నాటారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ 14వ వార్డులో మన ఇంటి చుట్టూ పరిసరాలలో ఎక్కువ ఖాళీ స్థలం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఖాళీ స్థలంలో మొక్కలు నాటడం ద్వారా మన ఇంటి పరిసరాలు ప్రశాంత వాతావరణంతో ఉంటుందని అన్నారు.దానివలన మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మైస శిరీష రవి,స్వామి,రాజు,శివ, కుమార్,భాస్కర్,రాజేంద్రప్రసాద్, ఆర్పి,ఆశ వర్కర్స్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నీటి వనరులను ప్రతి ఒక్కరూ కాపాడాలి

-- మున్సిపల్ కమిషనర్ కిషన్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో నీటి వనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ అన్నారు. శుక్రవారం హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆయన



ఉద్యోగులు కలిసి " నీటి ప్రతిజ్ఞ " చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో నీటి వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇంటింటా నీటి పొదుపు అలవాట్లను ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మున్సిపల్ సిబ్బంది ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. నీటి ప్రతిజ్ఞలో భాగంగా లీకేజీలను వెంటనే సరిచేయడం, వర్షపు నీటి సంరక్షణ, చెట్ల పెంపకం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ భూపాల్ రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా ఈనెల 11వ తేది శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజూరాబాద్ ట్రాన్స్ కో ఏఈ ఎం. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు హుజూరాబాద్ పట్టణం మొత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, ప్రజలకు కలుగుతున్న సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాలని ఆయన అన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలో టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేస్తుండగా అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వాహనం శుక్రవారం లభ్యమయింది. అక్రమ బియ్యం తరలింపును అరికట్టే చర్యల్లో భాగంగా శుక్రవారం అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా మహేంద్ర బొలెరో వాహనం అనుమానాస్పదంగా కనపడింది. దానిని ఆపి తనిఖీ చేయగా అందులో 101 బియ్యం సంచులు కనపడ్డాయి. వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా పిడిఎస్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిసింది. దీంతో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న హుజూరాబాద్ ఇందిరానగర్ కు చెందిన నార్ల రవీందర్ వీటిని తరలిస్తున్నట్టు గుర్తించారు. పలువురు వద్ద కొనుగోలు చేసిన బియ్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకోవడంతో ఆయనపై కేసు నమోదు చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సివిల్ సప్లై ఫుడ్ ఇన్స్పెక్టర్ ఇల్లందుల వినోద్ కుమార్, కానిస్టేబుల్ వేణు లు తెలిపారు.



సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ నర్సింగాపూర్,ఎలబాక గ్రామములో ముఖ్య మంత్రి చెక్కులు బాధితులకు శుక్రవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు.అనంతరం నర్సింగాపూర్ తో పలు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన కుటుంబాలను ఆయన పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ జడల రమేష్,ఉప సర్పంచ్ వసంత కుమార్,బి ఆర్ ఎస్ నేతలు కాంతా రెడ్డి,భూమయ్య,పోతరవేన రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగ్ లు,నోట్ బుక్స్ పంపిణీ.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనీ విద్యార్థులకు అదే గ్రామ స్వచ్ఛంద సంస్థ హరిహర క్షేత్రం కమిటీ సభ్యులు స్కూల్ బ్యాగ్స్,నోట్ బుక్స్,పెన్సిల్స్ పంపిణీకి ఏర్పాటు చేయగా,దీనికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి తో పాటు ఆసంస్థ సభ్యులు విద్యార్థులకు పంపిణీ చేశారు.



చిన్నారులకు నాణ్యమైన విద్యా పునాదులు అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



చిన్నారులకు నాణ్యమైన విద్యా పునాదులు అందించాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు నిర్వహించిన ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది 63 పాఠశాలల్లో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరో 48 పాఠశాలలకు విస్తరించడంతో ప్రస్తుతం మొత్తం 110 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు కీలకమని అన్నారు. చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు ఆటలు, పాటలు, కార్యాచరణ ఆధారిత బోధన అందించడం ద్వారా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు సమయానికి పాఠశాలకు హాజరవుతూ చిన్నారులతో ఆసక్తికరమైన విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల నమోదు పెంపు కోసం అవసరమైన సహకారం ఏదైనా ఉంటే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్నామని, ఈ శిక్షణ ద్వారా ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు చిన్నారులకు బలమైన విద్యా పునాదులు వేసే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శారద, జిల్లా అకాడమిక్ అధికారి షేక్, రిసోర్స్ పర్సన్స్, ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో భాగంగా 102 ఎకరాల్లో మెగా ఆయిల్‌పామ్ నాట్లు చేపట్టారు. పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గౌరవెల్లి రవీందర్ రావు 4.5 ఎకరాల పొలంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ నాట్ల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఆయిల్‌పామ్ సాగు చేపట్టిన రైతులు ప్రస్తుతం మంచి దిగుబడులు, అధిక ఆదాయం పొందుతూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. రైతులకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలైనా ఉద్యాన శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి, అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ పరిష్కరిస్తోందని చెప్పారు. ప్రస్తుతం వాతావరణ మార్పులు, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం అనిశ్చితంగా మారుతున్న నేపథ్యంలో, తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే సూక్ష్మ సేద్య పద్ధతుల్లో ఆయిల్‌పామ్ సాగు రైతులకు ఒక మంచి ప్రత్యామ్నాయమని వివరించారు. ఒక ఎకరం వరి సాగుకు



అవసరమయ్యే నీటితో సుమారు నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు పోషక యాజమాన్యం, నీటి యాజమాన్యం, తోటల నిర్వహణపై సాంకేతిక సూచనలు అందించారు. తెలంగాణ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆయిల్ కెమ్ ఇండియా లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కేషు కల్యాంకర్, ఉద్యాన అధికారి మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి రాము, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, రైతులు పాల్గొన్నారు.

అబద్ధాల ప్రచారంతో ప్రజలను మోసం చేయలేరు

బీఆర్ఎస్ విమర్శలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఘాటు కౌంటర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి వేడెక్కింది. సింగరేణి బొగ్గు బ్లాకులు, కన్నెపల్లి అంశాలపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తీవ్రంగా ఖండించారు. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఎంత చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, గత పాలనలో జరిగిన పరిణామాలను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణను అప్పుల భారంలోకి నెట్టిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజలకు నీతులు చెబుతోందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని, ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సమాంతరంగా అమలు చేస్తోందని చెప్పారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేకే బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ముఖ్యంగా సింగరేణి బొగ్గు అంశం, కన్నెపల్లి వ్యవహారంపై చేస్తున్న వ్యాఖ్యల్లో వాస్తవం లేదని అన్నారు. సింగరేణి సంస్థను బలహీనపరిచిన నిర్ణయాలు తీసుకున్న చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు.సింగరేణిలో ఒకప్పుడు వెలుగుచూసిన వైద్య సేవల అవినీతి వ్యవహారాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. టీబీజీకేఎస్ నాయకుల ప్రమేయంపై అప్పట్లోనే విజిలెన్స్ విచారణ జరిగి అరెస్టులు జరిగిన విషయాన్ని ప్రజలు మరచిపోలేదని గుర్తు చేశారు. గత పాలనలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై సమాధానం చెప్పాల్సిన వారు, ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో అధికారం కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండేదని, ప్రస్తుతం ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు ఇప్పుడు రాజకీయ ఆరోపణల కంటే పాలనలో కనిపిస్తున్న మార్పులను గమనిస్తున్నారని, అందుకే అసత్య ప్రచారాలకు స్పందించడం లేదని అన్నారు.రామగుండం నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలకు వాస్తవాలతోనే సమాధానం ఇస్తామని, ప్రజల విశ్వాసమే తమకు బలమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.విలేకరుల సమావేశంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మురికి కాలువల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవు

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య హెచ్చరిక

తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని ఆదేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మురికి కాలువల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవు అని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణ పరిధిలోని 19, 26 వార్డుల పరిసరాలను మున్సిపల్ చైర్మన్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న శానిటేషన్ పనులను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్లు చైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు, ఇంటి యజమానులు తమ ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇందుకోసం తాను నెల రోజులుగా ప్రతి వార్డును సందర్శిస్తున్నానని తెలిపారు. ఇండ్లలోని చెత్తను మురికి కాలువల్లో వేయడం వల్ల సమస్యలు వస్తున్నాయని, చెత్తను తడి, పొడి చెత్తగా విడదీసి మున్సిపల్ సిబ్బందికే ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో ఇటీవల 19 వార్డు అభివృద్ధికి 1 కోటి 87 లక్షలు, 26 వార్డు అభివృద్ధికి 46 లక్షల రూపాయలతో శిలాఫలకాలు వేసుకున్నామని, త్వరలోనే పనులు మొదలవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నల్లాల పద్మ, నల్లాల సురేష్, సుధమల్ల అమ్రిష్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, సురేందర్, వార్డ్ ఆఫీసర్లు సురేష్ నాయక్, సురేష్, జవాన్ చిన్న, వేణు లాల్, ఎలక్ట్రీషన్ పులిపాక నరేష్, వాటర్ సప్లై సిబ్బంది మహేష్, మెప్మా ఆర్పీ హసీనా, ఆశ వర్కర్ తిరుమల, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

డిఎస్పీ ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో శుక్రవారం రోజున యాదవ సామాజిక వర్గానికి చెందిన ఆవుల రాజయ్య ఇంటిలిజెంట్ డిఎస్పీగా ప్రమోషన్ రావడంతో కొనరావుపేట గ్రామంలో యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఆవుల రామయ్య రాజమ్మ దంపతుల కుమారుడు ఏప్రిల్ 29న ఇంటిలిజెంట్స్ డిఎస్పి గా ప్రమోషన్ రావడంతో డిఎస్పి ఆవుల రాజయ్య శ్రీమతి దంపతులకు యాదవ సంఘం కమిటీ ఉప సర్పంచ్ కత్తెర్ల రాయమల్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆవుల పోచాలు,దాడి కుమార్,దాడి గట్టయ్య,ఆవుల సంతు,భూస మల్లయ్య,ఆవుల రాజు,దాడి చంద్రయ్య,బుస పరశురాములు,ఆవుల కొమురయ్య,ఆవుల మహేష్,విష్ణు,గాండ్ల మహేష్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

కోల్ శాంప్లింగ్ మజ్దూర్ భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహణ

రామగిరి ప్రభాతవార్త సింగరేణి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో ఖాళీగా ఉన్న 01 కోల్ శాంప్లింగ్ మజ్దూర్ క్యాటగిరి 1 పోస్టు ఎంపిక కొరకు శుక్రవారం స్థానిక జి.వి.టి.సి నందు అభ్యర్థులకు రాత పరీక్షను నిర్వహించడం జరిగింది.ఇట్టి పోస్టుల కొరకు 60 మంది అర్హత గల ఉద్యోగులకు హాల్ టికెట్లను జారి చేయగా 55 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనారు.పరీక్ష నిర్వహణను ఎస్పోటు జియం, కన్వీనర్ యం. రామ్మోహన్ పర్యవేక్షించారు.పరీక్ష ఫలితాలను సాయంత్రం జి.యం కార్యాలయం, జీవిటిసి నందు ప్రకటించారు.ఇట్టి పరీక్ష నిర్వహణలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, నాణ్యత విభాగాధిపతి యం.డి.ఆసిఫ్ యాసిన్, జి.వి.టి.సి.మేనేజర్ సుజీత్, అధికారులు ఆర్.రాజేశ్వరి, పి.రాజేశం, రవిచంద్ర, ప్రీతి ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సి ఎం సహాయ నిధి దరఖాస్తు లో మార్పులు

కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



నిరుపేదలకు వరంగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులు స్వల్ప మార్పులు జరిగినట్లు కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండిలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎన్నిసార్లు అయినా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉండేదని తెలిపారు. కానీ ప్రస్తుతం ఒకసారి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందిన తర్వాత ఆరు మాసాల వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండదని, ఈ మార్పు ముఖ్య మంత్రి సహాయ నిధి దరఖాస్తుల ప్రక్రియ లో మార్పు చేయటం జరిగిందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఒక్కసారి దరఖాస్తు చేసుకుంటే తిరిగి ఆరు నెలల తర్వాత దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఆరు నెలల లోపు తిరిగి దరఖాస్తు చేసుకున్నట్లయితే తక్షణమే రిజెక్ట్ అవుతుందని ఈ విషయాన్ని గమనించి ప్రజలు తదనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

100 పడకల ఆసుపత్రి పై మాజీ ఎమ్మెల్యే డ్రామాలు

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి పరుగులు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 24 గంటలు ప్రజలకు అందుబాటులో

ఖండించిన మున్సిపల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:

వందపడకల 100 పడకల ఆసుపత్రి నిర్మాణంపై క్రెడిట్ కొట్టేయడానికి మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్ వచ్చి డ్రామాలు ఆడుతున్నారని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో శాంక్షన్ పేపర్లు తప్ప ఒక్క పనీ జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అన్ని పనులు అభివృద్ధి పథంలో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సత్యం చొరవతో వేగంగా పనులు..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో 37 కోట్ల 50 లక్షల నిధులతో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన ఎలక్ట్రికల్ వైరింగ్, ఫర్నీచర్ పనులు కూడా పూర్తి చేసి ఇంకో రెండు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.24 గంటలు ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్న 24 గంటలు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని పనులను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఆయన కృషితోనే చొప్పదండిలో ఆరోగ్య, విద్య, రైతు సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని అన్నారు.కుట్రపూరిత మాటలను తిప్పికొడతాం... కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి చూసి ఓర్వలేక గత ప్రభుత్వ పాలకులు కుట్రపూరితమైన, భయంతో కూడిన మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ అధికారంలోకి రాలేమనే భయంతోనే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు అని విమర్శించారు. ఇలాంటి కుట్రలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని హెచ్చరించారు.గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిటో ప్రజలకు తెలుసన్నారు. ఇప్పుడు మాత్రం ఫోటోలకు పోజులు ఇచ్చి క్రెడిట్ కొట్టేయాలని చూడటం సిగ్గుచేటని అన్నారు. పదేళ్లలో వాళ్ళు చేసిన పనులు సున్నా అని మా ప్రభుత్వం రెండేళ్లలో 90 శాతం పనులు పూర్తి చేసి రెండు నెలలు అందుబాటులోకి తెస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, గుర్రం సుజిత్ రెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేశం, కనుమల్ల రాజశేఖర్, నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్, వడ్నూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



స్కైలాబ్ పేరే ప్రత్యేకత

70వ దశకంలో దేశమంతా వణికించిన స్కైలాబ్ పేరు

చొప్పదండి,ప్రభాతవార్త:



అది 1979 జూలై 11 తేదీన స్కైలాబ్ అనే ఉపగ్రహం గతి తప్పిందని ఆధీనంలో లేకుండా. కూలిపోనుందని దాని ప్రభావం జిల్లా పైన పడుతుందని అప్పట్లో రేడియోలో వార్త పత్రికల్లో క థనాలు వచ్చాయి. దీంతో ప్రజలంతా భయాందోళనలకు గురై చనిపోతామని, ఉన్నప్పుడే అనుభవించాలని విందులు వినోదాలు అని చేసుకున్నారు కొందరైతే చనిపోతున్నామని కన్నీళ్లు పెట్టుకున్నారు విలువైన వస్తువులను బావులు గోతులలో గోడలలో భద్రపరుచుకున్నారు కొందరైతే తక్కువ ధరకు అన్ని అమ్ముకున్నారు జల్సాలు చేసుకున్నారు కానీ 1979 కాలై 11న శాస్త్రవేత్తలు స్కైలాబ్ ఉప గ్రహాన్ని సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించి సముద్రంలో కూలిపోయేటట్టు చేయడంతో గండం గడిచిందని ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. పునర్జన్మ లభించిందని అందరూ.విందులు వినోదాలు చేసుకున్నారు. ఆరోజు పుట్టిన వారంతా స్కైలాబ్ లయ్యారు. దేశ ప్రజలంతా ఉపగ్రహం పూలుతుందని గడగడలాడిన రోజు పలువురు జన్మించడంతో వారందరికీ స్కైలాబ్ అనినామకరణం చేశారు.భయపడిన వారందరూ పునర్జన్మ అనుకుంటున్న సమయంలో పుట్టిన వారందరికీ స్కైలాబ్ అనే పేరు పెట్టారు వీరు పుట్టిన వేల బతికి బయట పద్దామని తీపి గుర్తుగా పేరు పెట్టడంతో ఇప్పటికీ గ్రామాల్లో స్కైలాబ్ అనే పేరు దర్శనమిస్తుంది జ్యోతి శాస్త్ర రీత్యా మరికొందరు తమ పేరు చివర స్కైలాబ్ అని పెట్టుకున్నారు.ఊహ తెలికాక నా పేరు స్కైలాబ్ ఎందుకు పెట్టారో అర్థం కాలేదునేను పుట్టిన రోజు ప్రపంచమే ఊపిరిపీల్చుకుందని తెలుసుకున్నాక గర్వంగా అనిపించింది. మా అమ్మ నాన్న మేనమామలు, నాకు ఈ పేరు పెట్టారు.కందుల స్కైలాబ్ గౌడ్.. మంగళపల్లిగుర్తుగా ఉంటుందని ఆ పేరే పెట్టా.స్కైలాబ్ సముద్రంలో పడిపోయిన రోజు నాకు కొడుకుపుట్టాడు అందుకే గుర్తుగా సైలాబ్ అని పేరు పెట్టా, కొడుకు పుట్టకముందు బాగా భయగుట్టించ్రు మావోడు, పుట్టి అందరిని బతికిచ్చాడని సంబరపడ్డ అప్పటి గురుతులు ఇంకా చెదిరిపోలే, అప్పటి జ్ఞాపకాలు, పుట్టినరోజు నాడు ప్రతి ఏడాది గుర్తొస్తూనే ఉంది.కందుల చంద్రవ్వ మల్లయ్య...మంగళంపల్లి

వంద పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ ఆందోళన

పోలీసులకు నేతలకు మధ్య వాగ్వివాదం బలవంతంగా

అరెస్టు చేసి స్టేషన్ కు తరలించిన పోలీసులు

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం లోని బీసీ కాలనీ ప్రాంతంలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రామగుండం నియోజకవర్గ డిజిటల్ సభ్యత్వ ఇంచార్జ్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి లతోపాటు బి.ఆర్.ఎస్ నాయకులు చొప్పదండి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రి గేట్ల వద్దకు వచ్చి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులతో రవిశంకర్, రవీందర్ రెడ్డిలు మమ్ములను ఆస్పత్రి లోపలికి వెళ్ళనివ్వండంటూ డిమాండ్ చేశారు. అనుమతులు ఉంటేనే లోపలికి వెళ్లేందుకు అవకాశం ఉంటుందని, ఇప్పుడు లోపలికి పోవడానికి అనుమతి లేదంటూ చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్ తో పాటు పోలీసులు అడ్డుకొని బలవంతంగా వాహనంలో ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ హయాంలోని 37.50 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిందని వారు పేర్కొన్నారు. నిర్మాణం పూర్తయిన ఇంతవరకు ఆసుపత్రిని ప్రారంభించకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్, మినపాల తిరుపతిరావు, చిలుక రవీందర్, గడ్డం చుక్కారెడ్డి, కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, సర్పంచ్ బందారపు అజయ్ కుమార్, మాచర్ల వినయ్ కుమార్, నలుమచు రామకృష్ణ, కొత్తూరి మహేష్, వెల్మ నాగిరెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి,గుడిపాటి వెంకట రమణ రెడ్డి, గాండ్ల లక్ష్మణ్, వడ్నూరి భూమయ్య, పిడుగు తిరుపతి, ఎం డి అజ్జు, పెద్దేల్లి అనిల్, సుద్దాల శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



రైతు భరోసాతో రైతు కళ్లల్లో ఆనందం

పంట పెట్టుబడికి సహాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండ

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతులకు పంట పెట్టుబడి సహాయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకం రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ పేర్కొన్నారు. శుక్రవారం మార్కెట్ కార్యాలయం లో మాట్లాడుతూ, రైతులకు ఎకరాకు 6,000 రూపాయల చొప్పున రైతు భరోసా నిధులను ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తుందని తెలిపారు. ఒక ఎకరం నుంచి 8 ఎకరాల వరకు అర్హులైన రైతులకు రైతు భరోసా సొమ్ము అందజేసినట్లు చెప్పారు. ఇప్పటికే మండలంలోని అర్హులైన రైతులందరికీ రైతు భరోసా సొమ్ము చేరిందని వెల్లడించారు.వంట సాగు ప్రారంభ సమయంలోనే పెట్టుబడి సహాయం అందించడం వల్ల రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందని,వ్యవసాయ పనులు సకాలంలో ప్రారంభమవుతున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుంది అని చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అవిరామ కృషి చేస్తున్నారని కొత్తూరి మహేష్ కొనియాడారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఎమ్మెల్యే సత్యం చొరవతోనే చొప్పదండి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు, సీఎం రిలీఫ్ ఫండ్, రైతు భరోసా, రుణమాఫీ,ఇతర సంక్షేమ పథకాలువేగంగాఅమలవుతున్నాయని అన్నారు. రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో వ్యవసాయం పండుగలా మారుతుందని, రైతుల ఆదాయం పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని మహేష్ తెలిపారు. మార్కెట్ కమిటీ తరపున రైతులకు ఎలాంటి సమస్యలున్నా తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని కొత్తూరి మహేష్ హామీ ఇచ్చారు.

పెరటి కోళ్ల పెంపకం వల్ల లాభాలు

సర్పంచ్ ప్రేమలత

చొప్పదండి,ప్రభాతవార్త:

పెరటి కోళ్ల పెంపకం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందవచ్చునని రుక్మాపూర్ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి మండలం లోని రుక్మాపూర్ గ్రామంలో ఎన్ ఆర్ ఎల్ ఎం, సెర్ప్ సి ఐ ఎఫ్ ద్వారా కోడి పిల్లలు పౌల్ట్రీ మదర్ యూనిట్ లోని కోడి పిల్లలు గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల లోనీ అన్ని గ్రామాల సంఘ సభ్యులకు పెరటి కోళ్ల పెంపకం కింద 45యూనిట్లు 800 కోడి పిల్లలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఏపీఎం వాణిశ్రీ, వార్డు మెంబెర్స్ , సి.సి పరశురాము , శ్రీనివాస్, వి. ఓ అధ్యక్షురాలు వి.ఓ. ఏ మంగ, కవిత సంఘ సభ్యులు పాల్గొన్నారు..



రాష్ట్ర, జోనల్ పోలీస్ క్రీడల్లో జిల్లా పోలీసుల సత్తా

మూడు పతకాలతో మెరిసిన క్రీడాకారులు
విజేతలను సన్మానించిన ఎస్పీ మహేష్ బి. గితే

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌తో పాటు జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని చాటారు. విజేతలను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ..మహేష్ బి. గితే.. అభినందించి పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.మల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా జూలై 7 నుంచి 9 వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు మూడు పతకాలు సాధించారు. యోగ విభాగంలో రిజర్వ్ కానిస్టేబుల్ ..దేవరాజ్.. స్వర్ణ పతకం, ఆర్మ్ రెజ్లింగ్‌లో ఆర్ఎస్ఐ ..శ్రీనివాస్.. కాంస్య పతకం, పవర్ లిఫ్టింగ్‌లో ఆర్మ్ కానిస్టేబుల్ ..సంతోష్.. రజత పతకం గెలుచుకుని జిల్లా ప్రతిష్ఠను ఇనుమడింపజేశారు.అదేవిధంగా కరీంనగర్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ..సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు, ...బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్, ...వీర్నపల్లి ఎస్ఐ లక్ష్మణ్, ...వేములవాడ రూరల్ కానిస్టేబుల్ రాజశేఖర్, ఏఆర్ కానిస్టేబుళ్లు ....హరీష్, ...కిరణ్..లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గెలుపోటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో కూడా ఇదే స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు. ఈసారి విజయం సాధించని వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకుని మరింత పట్టుదలతో సాధన కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ..సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు, ...ఆర్ఐ (అడ్మిన్) సురేష్.., పలువురు ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్ నిర్వాకులు నిబంధనలు పాటించాలి

ఎంపీఓ రాజేశ్వర్

చందుర్తి / ప్రభాత వార్త:



వాటర్ ప్లాంట్ నిర్వాకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని చందుర్తి ఎంపీ ఓ. రాజేశ్వర్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు మూడపల్లి గ్రామంలో శుక్రవారం వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి నిర్వాకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజల ఆరోగ్య రక్షణ కోసం వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. కలుషిత నీటిని నివారించడానికి ప్లాంట్లలో కఠినమైన ప్రమాణాలు, పరిశుభ్రత, సరైన శుద్ధి ప్రక్రియలు అవసరమన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల నుంచి లైసెన్స్‌లు పొందాలన్నారు. ప్రతీ రోజూ నీటిని, శుద్ధి చేసిన నీటిని ల్యాబ్‌లో పరీక్షించాలన్నారు. పీహెచ్ విలువలు 6.5 నుంచి 8.5 మధ్య ఉండేలా చూసుకోవాలన్నారు. నీటిలో కరిగిన ఘన పదార్థాల స్థాయి 75150 పిపిఎమ్ పరిమితిలో ఉండాలన్నారు. రివర్స్ ఆస్మాసిస్ మెంబ్రేన్లు, అల్ట్రా వయోలెట్, లాంప్స్ క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. నీటిని నింపే క్యాన్లు లేదా బాటిళ్లు పూర్తిగా స్క్రిమిరహితం చేసి ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు


వెల్గటూర్, ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం సుల్తానాబాద్ మండలం మడక గ్రామానికి చెందిన నూనె రాజు (45, తండ్రి: రాములు) తన మోటార్ సైకిల్ పై వెల్గటూర్ నుండి ధర్మారం గ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో ఎండపల్లి గ్రామ సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న ఒక ట్రాక్టర్ ఆయన బైక్‌ను బలంగా ఢీకొట్టింది. అంబారిపేట గ్రామానికి చెందిన ఆరెల్లి ఈశ్వర్ (తండ్రి: కనకయ్య) అనే డ్రైవర్ తన ట్రాక్టర్‌ను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి రాజు బైక్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో రాజు కింద పడిపోవడంతో తలకు తీవ్రమైన రక్తగాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మృతుడి కుమార్తె పెసరి శ్వేత (భర్త: శ్రావణ్) ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, తదుపరి చర్యలు చేపట్టినట్లు ఇంచార్జ్ ఎస్సై రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆశీరెడ్డిపల్లెలో వనమహోత్సవం

చందుర్తి/ ప్రభాతవార్త



చందుర్తి మండలం ఆశీ రెడ్డిపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామ సర్పంచి బొజ్జ మల్లేశం ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు, ఈ సందర్భంగా సర్పంచ్ బొజ్జ మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఉద్యమంల చేపడుతుందని తెలిపారు, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన జడ్పీహెచ్ఎస్ రికార్డ్ అసిస్టెంట్‌కి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రికార్డ్ అసిస్టెంట్ అయిల్ల రాజేశేఖర్ కి పాఠశాల ప్రదానోపాద్యా యులు కె.రవీందర్ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తేలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు కె.రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాద్యాయులు పి.ముత్యం రావు,వి. అంజలి,పాఠశాల ఉపాద్యాయులు కె సంజీవరెడ్డి,ఎన్.మహేశ్ కుమార్,గోపాల్,శ్రీనివాస్,రజిత, రమేష్ సిఆర్పి తీష్,విద్యార్థులు పాల్గొని రికార్డ్ అసిస్టెంట్ ఎ.రాజశేఖర్‌ని ఘనంగా పూలమాల, శాలువతో సన్మానించారు.2022 నుండి ఉద్యోగరిత్యా అతను సేవలను గుర్తించి అభినందించడం జరిగింది.సన్మాన గ్రహిత రాజశేఖర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తేలుకుంట పాఠశాలకు బీరువా ను బహుకరించారు.

ప్రజల ఉపాధి స్థితిగతులపై గణాంక శాఖ సర్వే

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజల ఉపాధి స్థితిగతులను తెలుసుకునేందుకు జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌ను కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ సర్వే జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మొదట సాధారణ వివరాలు సేకరించి, ఆ తర్వాత ఎంపిక చేసిన కుటుంబాలను మూడు నెలల పాటు నెలకు ఒకసారి పరిశీలించి మొబైల్ ట్యాబ్ ద్వారా తుది వివరాలను నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

వేములవాడ వార్త

అనుపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన రామకృష్ణ

వేములవాడ టౌన్, ప్రభాతవా



వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదం చాలా బాధాకరమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ అన్నారు.. శుక్రవారం రోడ్డు ప్రమాదానికి గురై ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆయనపరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం లేదా ప్రభుత్వం స్పందించి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. అలాగే మెరుగైన వైద్యం అందించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్, బిజెపి నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్య క్షత్రియ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండల ఆర్య క్షత్రియ సంఘం మండల అధ్యక్షులుగా లింగంపల్లి తిరుపతి ఎన్నికయ్యారు, శుక్రవారం మండలంలో మర్రి గడ్డ గ్రామంలో జరిగిన సంఘ ఎన్నికల్లో అధ్యక్షులుగా తిరుపతి ఉపాధ్యక్షుడిగా గోజీగారి గంగయ్య, క్యాషియర్ గా ఉగిలే శ్రీనివాస్ సలహాదారులుగా వరికెల శ్యాంరావు,కార్యదర్శిగా అంబిరి శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, వీరితోపాటు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

డిఈఓ ప్రతాప నవీన్‌కు సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త:

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ (డిఈఓ)గా బదిలీపై వచ్చిన ప్రతాప నవీన్‌ను 6ఎ మేజర్ టెంపుల్ ఎంప్లాయీస్ కమిటీ కో చైర్మన్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, ఏఈఓ శ్రవణ్, సూపరింటెండెంట్‌లు శివ సాయి విజయ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రతాప్ నవీన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వేములవాడ దేవస్థానం అభివృద్ధికి ఆయన సేవలు విశేషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల ప్రతినిధులు, పలువురు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



కార్మికుల కర్షకుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన గీట్ల

మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడు సురేందర్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:

కార్మికులు,కర్షకుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడుమాజీ ఎమ్మెల్యే గీట్ల జనార్ధన్ రెడ్డి అని మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ గీట్ల జనార్దన్ రెడ్డి జయంతి వేడుకలు మంథని మార్కెట్ కమిటీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న గీట్ల జనార్దన్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీట్ల జనార్ధన్ రెడ్డి మంథని ప్రాంత అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని, రైతులు, కార్మికులు, పేదల సంక్షేమమే ఆయన ధ్యేయంగా పనిచేశారని అన్నారు. ఆయన బాటలో నడుస్తూ సమాజ సేవ చేయడానికి అందరూ ముందుకు రావాలన్నారు.నేడు యువత రాజకీయాల్లోకి వచ్చి గీట్ల ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు . మంథని రెడ్డి సంఘం ఎప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందన్నారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఆకుల కిరణ్, ఆజీమ్ ఖాన్, రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి ఏలుకోరు సత్యనారాయణ రెడ్డి, మూల చంద్రశేఖర్ రెడ్డి, బయ్యపు మురళీధర్ రెడ్డి, లంబు ప్రభాకర్ రెడ్డి, మారం సత్యనారాయణ రెడ్డి, మసిపట్ల రమణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మందల మల్లారెడ్డి, చందుపట్ల సుధాకర్ రెడ్డి, గీట్ల జనార్దన్ రెడ్డి తనయుడు గీట్ల అగ్ని పుత్రుడు, అల్లుడు కొండం గంగారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

సంస్థను నడిపించే అధికారుల సమస్యలను విస్మరించవద్దు

అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

యాదవ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

రామగిరి ప్రభాతవార్త సంస్థ నడిపించే అధికారుల సమస్యలను విస్మరించవద్దని అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని యాదవ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అన్నారు. రామగుండం ఆర్ జి 3 ఏరియా జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి అధికారులు చేపట్టిన నిరాహార దీక్షకు సింగరేణి యాదవ ఉద్యోగుల సంఘం తరఫున శుక్రవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు దీక్షా శిబిరాన్ని సందర్శించి అధికారులకు పూలమాలలు వేసి తమ పూర్తి మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో అధికారులు, కార్మికులు, ఉద్యోగులు ఒకే కుటుంబ సభ్యులని, సంస్థ పురోగతిలో ప్రతి ఒక్కరి పాత్ర సమానంగా ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు లేవనెత్తిన న్యాయమైన సమస్యలను యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు.సింగరేణి సంస్థలో అధికారులు కుటుంబానికి తండ్రిలాంటి వారని, వారి అనుభవం, నాయకత్వం, మార్గదర్శకత్వంతోనే



సంస్థ సమర్థవంతంగా ముందుకు సాగుతోందన్నారు. అలాంటి అధికారులు నిరాహార దీక్ష చేపట్టాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు మరింత జఠిలం కాకముందే సానుకూల దృక్పథంతో చర్చలు జరిపి, సంస్థకు ఎలాంటి నష్టం కలగకుండా వెంటనే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.దీక్షలో ఉన్న అధికారులు మాట్లాడుతూ, తమ డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవేనని, సంస్థ ప్రయోజనాలు, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టామని ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే స్పందించి చర్చలకు ముందుకు వచ్చి సమస్యలనుపరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్త వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం మంథని లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని మండిపడ్డారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4వేలకు కుదించాలని ఆలోచన మానుకోవాలని ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులకు రెండు జతల యూనిఫాం పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర, ఇస్కాన్, మున్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలు అప్పగించి వారితోనే నిర్వహించాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఎంఈఓ, డిఓ , లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యాపారం అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని విద్యా హక్కు చట్టం అమలు చేసి వేరే విద్యార్థులకు 25శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి జీవో నెంబర్ 7,8,9 లను రద్దు చేయాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు యూనిఫామ్ నోట్ బుక్స్ విక్రయ కేంద్రాలను వెంటనే మూసివేయాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనానికి పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలని అద్దె భవనాలలో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు హాస్టల్లకు పక్కా భవనాల నిర్మించాలని వారు డిమాండ్ చేశారు విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, నాయకులు తిరుపతి, రాకేష్,అవినాష్, సాయి, సుమన్ విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీలో మంథని వాసులకు చోటు

మంథని ప్రభాతవార్త:తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో మరుకుగా పాల్గొన్న పలువురు ఉద్యమకారులకు ఫోరం రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాల్లో భాగంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎక్కేటి అనంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వేల్పుల గట్టయ్య, మంథని నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ గా మంథని సాయికుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా మంథని విద్యార్థి యువత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో



తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు ఫోరం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని యువతకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ కారులు రామడుగు మారుతీ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, రొడ్డ లింగయ్య, ముస్కుల ప్రభాకర్ రెడ్డి, మాదాసి అనిల్ తో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

మంథని వార్త



గ్రామాన్ని పరిశుభ్రత పచ్చదనంతో ఉంచడమే లక్ష్యం

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జెసిబి తో చెత్తాచెదారం తొలగింపు సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్

రామగిరి ప్రభాతవార్త



పరిశుభ్రంగా పచ్చదనంగా ఉంచడమే లక్ష్యమని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ అన్నారు. శుక్రవారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం, ప్రభుత్వ పాఠశాల వెనకాల గల పెద్ద కెనాల్ లో పేరుకుపోయిన చెత్తా చెదారం, జెసిబి తో తొలగించారు.డ్రైన్ వ్యర్థాలు మరియు పూడిక కారణంగా నీటి ప్రవాహానికి ఆటంకం మరియు వర్షాకాలం దృష్ట్యా ప్రజలకి దోమలు,క్రిమికీటకాలు వస్తాయని దృష్టిలో పెట్టుకుని చెత్త చెదారం నిలవ ఉండొద్దని ముందస్తుగా పూర్తిస్థాయిలో శుభ్రపరిచే పనులు చేపట్టామన్నారు.గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం, వర్షపు నీరు సజావుగా వెళ్ళేలా చర్యలు తీసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి ఆవరణలో చెత్తాచెదారం పారే యకుండా, చెత్తబుట్టలో వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న,వార్డు సభ్యులు గొల్లపల్లి సాహిత్య నరేష్, రామిండ్ల గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు గొల్లపల్లి రాయమల్లు పాల్గొన్నారు.

ఇకపై 108లోనూ పాము కాటుకు మందు !

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఊరట

మంథని ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత ప్రజలు ముఖ్యంగా రైతులకు ఎదురయ్యే ప్రమాదాల్లో ప్రముఖమైనది పాముకాటు. మన ప్రాంతాల్లో ఉండే అత్యంత విషసర్పాల్లో రెండు, మూడు రకాలే ఎక్కువగా మనకు ఎదురవుతుంటాయి.నాగుపాము, రక్తపింజరి, కట్లపాము ఈ మూడు పాముకాట్లే మనిషి ప్రాణాలను తీస్తుంటాయి. పాము కాటు వేసిన గంటలోపే ఆస్పత్రులకు వెళ్తే ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో మారుమూల గ్రామాల ప్రజలు సరైన సమయంలో ఆస్పత్రులకు వెళ్లలేక ప్రాణాలు కోల్పోతుంటారు. వారి కోసం ప్రభుత్వం ఇకపై 108లోనూ పాముకాటుకు మందును ఉంచింది.ప్రభుత్వం చేసిన ఈ కొత్త ఆలోచనతో ఎంతోమంది రైతులు, ప్రజలు సకాలంలో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఎవరికి ఏ సమయంలో ప్రమాదం జరిగినా కొద్ది క్షణాల్లోనే 108 అక్కడ ఉంటుంది. ఈ 108లో ఎక్కువగా యాక్సిడెంట్ కేసులే వస్తుంటాయి. దానికి సంబంధించిన మందులే ఉంటాయి. అత్యవసర చికిత్స చేసేందుకు అనుకూలమైన విధంగా 108 వాహనాలను సిద్ధం చేశారు. ఇకపై అందులో పాముకాటు మందు కూడా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

మంథని ప్రభాతవార్త:కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ నెల 14న భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచర్ల ఓపెన్ కాస్ట్, శాత్రాజపల్లి బొగ్గు గనిని సందర్శించనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ కోరారు. ఈ సందర్శన ద్వారా సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, గనుల విస్తరణ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ప్రాంత అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు. కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డగా రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా బొగ్గు గనుల ప్రాంతాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొండపాక సత్య ప్రకాష్ అన్నారు. ఈ పర్యటన భూపాలపల్లి జిల్లాకు మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఎంజేపీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ఎంజేపీ టిబీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ అంజలీదేవి ఒక ప్రకటనలో తెలిపారు.బాలురకు బైపీసీ గ్రూపులో, బాలికలకు ఎంపీహెచ్‌డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్), పీఎస్‌టిటి (ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్) వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు పదో తరగతిని ఒకే ప్రయత్నంలో ఉత్తీర్ణులై, ఎస్ఎస్‌సీలో 450 కంటే ఎక్కువ మార్కులు సాధించి ఉండాలని తెలిపారు.అర్హత గల విద్యార్థులు ఎస్ఎస్‌సీ మెమో జిరాక్స్, ఆధార్ కార్డు ఒరిజినల్‌తో పాటు జిరాక్స్, ఎస్ఎస్‌సీ బోనాఫైడ్ సర్టిఫికేట్ తీసుకొని ఈ నెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు తిమ్మాపూర్, కరీంనగర్‌లోని ఎంజేపీ బాలికల విద్యాసంస్థలో ఉన్న రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రీజినల్ కోఆర్డినేటర్ కోరారు.

యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త





భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యమధర్మరాజు దేవాలయంలో శుక్రవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు,వేద పండితులు యమధర్మరాజు వారికి పురుష సూక్తం,శ్రీ లక్ష్మీ సూక్తం,మన్య సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అలాగే ఆయుష్య హోమంతో ప్రత్యేక పూజలు,హారతి మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా, స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు శ్రీ యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాదవ్‌నగర్‌కు విద్యుత్ వెలుగులు

14 విద్యుత్ స్తంభాల ఏర్పాటు

దశాబ్దాల సమస్యకు పరిష్కారం..

7వ వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డు యాదవ్‌నగర్‌లో దశాబ్దకాలంగా నెలకొన్న విద్యుత్ సమస్యకు తెరపడింది. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారంతో, ఏడో వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ చొరవ తీసుకోవడంతో యాదవ్‌నగర్‌తో పాటు విజ్ఞాన్ పాఠశాల వీధిలో 14 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు.యాదవ్‌నగర్‌లో జడల రాజు–కూకట్ల రవి ఇంటి నుంచి కూకట్ల రాములు వరకు, కావేటి సదానందం ఇంటి నుంచి కావేటి కుమార్ వరకు, రౌతు సూరి ఇంటి నుంచి బోయిని లక్ష్మణ్ వరకు, అలాగే విజ్ఞాన్ పాఠశాల ముందు ఆర్నకొండ నరసయ్య ఇంటి నుంచి రుద్రారపు కనకయ్య ఇంటి వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో కాలనీలో వెలుగులు నిండాయి. చాలా కాలంగా విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ పనులతో ఉపశమనం లభించింది.మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటైన తర్వాత అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ తెలిపారు. ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు దాసరి విజయ్‌కుమార్, రౌతు సూర్యం, అమ్ముల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



సివిల్స్ కోచింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ బండ శ్రీనివాస్ పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సివిల్స్ కోచింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ బండ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని టీజీఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్ కమ్‌మెయిన్స్) 202627) పరీక్షలకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత కోచింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఈ కోచింగ్‌కు అర్హులని, అభ్యర్థులు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకూడదని పేర్కొన్నారు. ప్రవేశం కోసం జూలై 29న ఆబ్జెక్టివ్ విధానంలో ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో పార్ట్‌ఏ (జనరల్ స్టడీస్)కు 200 మార్కులు, పార్ట్‌బీ (సీ ఎస్ ఏ టీ)కు 100 మార్కులు కేటాయించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు జూలై 19 చివరి తేదీ అని వెల్లడించారు. గతంలో స్టడీ సర్కిళ్లలో 2, 3 లేదా 5 నెలల శిక్షణ పొందిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 1980 నుంచి ఇప్పటివరకు 437 మంది అభ్యర్థులు సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించారని, వీరిలో 52 మంది ఐఏఎస్, 56 మంది ఐపీఎస్, ఇద్దరు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు, 327 మంది ఇతర కేంద్ర సర్వీసుల్లో ఎంపికైనట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 04023546552, 8121626423 నంబర్లను సంప్రదించవచ్చని, ఆన్‌లైన్ దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా సమర్పించాలని కోరారు. ఆయన వెంట వెన్న రాజా మల్లయ్య ఉన్నారు.

ఓటరు నమోదు పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపు

పెద్దపల్లిలో 33, 19 వార్డుల్లో నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయి పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఓటరు నమోదు పారదర్శకంగా నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మసీదు సమీపంలోని 33వ వార్డు భారత్ నగర్, 19వ వార్డు బండారికంట లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ఓటరు నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించే ఈ ప్రక్రియలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి ఫారాలను సేకరించేటప్పుడు ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సందేహాలను నివృత్తి చేసేందుకు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు మున్సిపల్ సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అలాగే, గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సమైక్య సంఘాల సభ్యుల సహకారంతో ఎన్యూమరేషన్ ఫారాలను ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షి ంచి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ తనిఖీలో ఆర్డిఓ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 15 లోగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఈనెల 15 లోగా ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణ పరిధిలోని 7వ వార్డ్ భూంనగర్ ప్రాంతంలో కౌన్సిలర్ ఈర్ల స్వరూప ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకొని వివరాలను అందజేసి, బి ఎల్ ఓ, మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. కౌన్సిలర్లు తమ వార్డు పరిధిలో బి ఎల్ ఓ, వార్డ్ ఆఫీసర్లను సమన్వయం చేసుకుంటూ ఈ నెల 15 తేదీ కల్లా ఈ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈర్ల స్వరూప, రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ అంజయ్య, జిపిఓ రాధ, మెప్మా ఆర్పీలు సరిత, ఉమా పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

బుగ్గారంలో శ్రీ గ్లోబల్ ప్రైవేట్ పాఠశాల ప్రారంభం

బుగ్గారం ప్రభాతవార్త



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గ్లోబల్ ప్రైవేట్ పాఠశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి విద్యాసంస్థను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, ఈ విద్యాసంస్థ ద్వారా మండల విద్యార్థులకు ఉత్తమ విద్య అందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూభారతి సర్వేకు రైతులు సహకరించాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ లత

బుగ్గారం ప్రభాతవార్త



గంగాపూర్ గ్రామంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఆధ్వర్యంలో భూ భారతి భూసర్వే గ్రామ సభ నిర్వహించడం జరిగినది. కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సర్వేయర్లు క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి ప్రతి రైతు కమతం యొక్క నక్ష తయారు చేస్తారని తెలియజేశారు. ఈ సర్వేకు రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు రైతులు మరియు తహశీల్దార్ బుగ్గారం, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జగిత్యాల , డిప్యూటీ ఇన్స్పెక్టర్, డిప్యూటీ సర్వేయర్ లు, జీపిఓలు, అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ ఆర్)2026 కార్యక్రమంలో భాగంగా జూలై 24 నాటికి ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్ పవన్ కుమార్ శర్మ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పురోగతిని ఆయన సమీక్షి చించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొనగా, జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 22 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు మాత్రమే డిజిటలైజ్ అయ్యాయని తెలిపారు. ఇప్పటికే గడువులో సగం సమయం పూర్తయిన నేపథ్యంలో మిగిలిన 14 రోజుల్లోనే డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి రోజూ కనీసం 8 శాతం చొప్పున డిజిటలైజేషన్ జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పంపిణీ చేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని తిరిగి ఓటర్ల నుంచి సేకరించి డిజిటలైజ్ చేయడం అధికారుల బాధ్యతేనని తెలిపారు. అనేక మంది బీఎల్‌వోలు ఇప్పటి వరకు ఒక్క ఫారాన్ని కూడా డిజిటలైజ్ చేయలేదని, అలాంటి బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించి వారి పనితీరును మెరుగుపర్చాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి ఇతర కార్యక్రమాల కంటే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి రోజు యాదృచ్ఛికంగా ఐదుగురు బీఎల్‌వోలకు ఫోన్ చేసి వారి పురోగతిని తెలుసుకోవాలని, దీంతో పనిలో వేగం పెరుగుతుందని అన్నారు. పనితీరు బలహీనంగా ఉన్న బీఎల్‌వోలకు ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, వాలంటీర్ల ద్వారా అవసరమైన సహకారం అందించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్)ను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టాలని, 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.కొన్ని జిల్లాలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో మంచి పురోగతి సాధిస్తున్నాయని పేర్కొంటూ నల్గొండ జిల్లా కలెక్టర్ పనితీరును అభినందించారు. ఇదే స్ఫూర్తితో అన్ని జిల్లాలు లక్ష్య సాధనలో ముందుండాలని ఆకాంక్షి చించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 99.6 శాతం మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటివరకు 21.94 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఇంకా మూడు వేలకుపైగా ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు.పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ శాతం తక్కువగా నమోదవుతోందని పేర్కొన్న ఆయన, తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లా కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్.డి.ఓ.లు మధుసూదన్, జీవాకర్ రెడ్డి , నరసింహారావు, తాసిల్దారులు,ఎన్నికల విభాగానికి చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూముల సర్వే ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి

-అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

జిల్లాలో చేపడుతున్న భూముల సర్వే, రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సాదా బైనామా-భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రతి అంశంలో అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ ప్రజలకు వేగంగా సేవలు అందించాలన్నారు.శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్డీవోలు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులతో భూముల సర్వే, రీసర్వే, భూభారతి-సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో చేపట్టిన భూముల సర్వే నంబర్లపై రీసర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 70 గ్రామాల్లో భూముల సర్వే నంబర్లపై సర్వే చేపడుతున్నామని, ఇప్పటికే ఏడు గ్రామాల్లో పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా యుద్ధ ప్రాతిపదికన సర్వే నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సుమారు 94,637 ఎకరాల భూముల సర్వే చేపట్టనున్నట్లు పేర్కొన్న కలెక్టర్, ఈ కార్యక్రమాన్ని



విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరిని చేరుకోవాలని ఆదేశించారు. అందరికీ ఎనిమరేషన్ దరఖాస్తులు అందేలా చూడాలన్నారు. ప్రతి 10 మంది బీఎల్‌వోలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి, పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించి, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మోబిన్, కాలీచరణ్,మాధవితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లాలోని ప్రతి గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై ఇల్లంతకుంట, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. నాలుగు రకాల చెత్త బుట్టలు ప్రదర్శనలో పెట్టారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ గ్రామ జనాభా, అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో కనీస వసతుల కల్పన, గ్రామంలో మురుగునీటి కాలువలు, ఇతర మౌలిక వసతులు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నిబంధనల ప్రకారం వినియోగించాలని తెలిపారు. వీబీజీ రాంజీ కింద వివిధ పనులు చేసుకునే అవకాశం ఉందని, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్ ఇతర ప్రభుత్వ శాఖలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల కింద గ్రామాభివృద్ధికి



సంబంధించిన పథకాల వివరాలు తెలుసుకొని దానికి అనుగుణంగా తమ గ్రామంలో పనులు చేసుకోవాలని తెలిపారు. వీబీ జీ రాంజీ కింద ప్రతి వర్షం నీటి బొట్టు భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు, నీటి వనరుల సంరక్షణ, మొక్కల పెంపకం, ఇతర పనులు చేసుకోవచ్చని తెలిపారు. శ్రీ నిధి కింద స్వయం ఉపాధి పథకాలు అమలు చేసే అవకాశం ఉందని వివరించారు. గ్రామంలోని నీటి ట్యాంకును శుభ్రం చేయించాలని, మురుకు కాలువలు నిత్యం శుభ్రం చేయించాలని, నీటి సరఫరాను చేయించాలని, ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, ఆయా మండలాల ఎంపీడీఓలు పాల్గొన్నారు.

నక్ష సర్వే పకడ్బందీగా పూర్తి చేసి ప్రతి ఇంటి వివరాలు పక్కాగా నమోదు చేయాలి

●జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

●వేములవాడలో నక్ష సర్వే పరిశీలన

వేములవాడ టౌన్, ప్రభాత వార్త



నక్ష సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో రోవర్ యంత్రంతో నక్ష సర్వే కొనసాగుతుండగా శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒక ఇంటి చుట్టు కొలతలు ట్యాబ్ లో ఎంట్రీ అవుతున్న విధానాన్ని పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. నక్ష సర్వేతో ప్రతి ఇంటికి సంబంధించిన పూర్తి విస్తీర్ణం వివరాలు పక్కాగా నమోదు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సంయుక్తంగా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. త్వరలోనే వేములవాడ పట్టణానికి సంబంధించిన నక్ష సిద్ధం అవుతుందని తెలిపారు.ఈ పరిశీలనలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, మున్సిపల్ కమిషనర్ లోకేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్‌కు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంలు పాల్గొని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్‌కు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బొంకూరి శంకర్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షి చించారు. ఈ కార్యక్రమంలో బొంకూరి నరేందర్, కుక్క అశోక్ పాల్గొన్నారు.

గడువులోగా సిఎంఆర్ బకాయిలు చెల్లించాలి

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గడువులోగా సిఎంఆర్ బకాయిలు చెల్లించాలనీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రబీ 202223 సీజన్‌కు సంబంధించిన ఆక్షన్ ప్యాడీ,డిఫాల్ట్ మిల్లర్స్ సీఎంఆర్,రికవరీపై శుక్రవారం ఒక కీలక సమీక్షా సమావేశం జరిగింది.జిల్లా అదనపు కలెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి సంయుక్త అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారులు,మిల్లర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బకాయి పడ్డ సీఎంఆర్,ఆక్షన్ ప్యాడీ నిధులను పూర్తిగా చెల్లించాలని మిల్లర్లను ఆదేశించారు.ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయకుండా మిల్లింగ్ ప్రక్రియను, రికవరీలను అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

కోల్ శాంప్లింగ్ మజ్దూర్ భర్తీ కోసం రాత పరీక్ష

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో ఖాళీగా ఉన్న 01 కోల్ శాంప్లింగ్ మజ్దూర్ క్యాటగిరి 1 పోస్టు ఎంపిక కొరకు శుక్రవారం స్థానిక జి.వి.టి.సి నందు అభ్యర్థులకు రాత పరీక్షను నిర్వహించడం జరిగింది.ఇట్టి పోస్టుల కొరకు 60 మంది అర్హత గల ఉద్యోగులకు హాల్ టికెట్లను జారి చేయగా 55 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనారు.పరీక్ష నిర్వహణను ఎస్పోటు జియం, కన్వీనర్ యం. రామ్మోహన్ పర్యవేక్షి ంచారు.పరీక్ష ఫలితాలను సాయంత్రం జి.యం కార్యాలయం, జీవిటిసి నందు ప్రకటించారు.ఇట్టి పరీక్ష నిర్వహణలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, నాణ్యత విభాగాధిపతి యం.డి.ఆసిఫ్ యాసిన్, జి.వి.టి.సి.మేనేజర్ సుజీత్, అధికారులు ఆర్.రాజేశ్వరి, పి.రాజేశం, రవిచంద్ర, ప్రీతి ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో 15 00ఎకరాల ఆయిల్ పామ్ లక్ష్యం

జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి కట్ట లత



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లాలో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం 1500 ఎకరాల ఆయిల్ పామ్ సాగును లక్ష్యంగా నిర్దేశించిందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి కట్ట లత ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా ఇప్పటివరకు 141 ఎకరాల్లో డ్రిప్ అనుసంధానంతో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగిందని,ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఆసక్తి గల రైతులు వెంటనే ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.జిల్లాలో గత 4 సంవత్సరాలుగా ఇప్పటికే 5,011 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతోందని వెల్లడించారు.ప్రస్తుత ఎల్ నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి లభ్యతను బట్టి,రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.దీని ద్వారా తక్కువ నీటితో అధిక ఆదాయం పొంది, రైతు సోదరులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.20222023 ఆర్థిక సంవత్సరంలో మొక్కలు నాటిన రైతుల తోటల్లో ఇప్పటికే దిగుబడులు ప్రారంభమయ్యాయని ఆమె తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సరిపడా దిగుబడి ఇంకా రానందున,రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని చెప్పారు.రైతుల గ్రామాలకు సమీపంలో ఉన్న వేబ్రిడ్జిల ద్వారానే దిగుబడులను తూకం వేయించి,ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

రాజాపూర్‌లో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి 22వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ 22వ వార్షికోత్సవాన్ని గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మరియు ఆలయ కమిటీ చైర్మన్ నరహరి సంతోష్ గ్రామస్తులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లెల భాగ్యలక్షి మ్మ కొమురయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఈ కార్యక్రమానికి హాజరై అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.అనంతరం స్వామివారికి మహానైవేద్యం సమర్పించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఉగ్గె లక్షి మ్మ శంకరయ్య కాశెట్టి నగేష్ దంపతులు అన్నదానం ఏర్పాటు చేసారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. ఇలాంటి ఉత్సవాలు గ్రామంలో ఐకమత్యాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని మరింత పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పుల్లెల సతీష్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య, సర్పంచులు కొండవేన దివ్య సుధాకర్, ఇ్నల్లదుల సంజీవ్, వీరగొని రమాదేవి శ్రీనివాస్, వార్డ్ సభ్యులు శేషికుమార్, పుల్లెల సుజాత, పుట్ట లక్షి మ్మ, ఎండి హ్యాపీజ్, మాజీ ఉప సర్పంచ్ లు ఉగ్గే కుమార్, నునేటి లింగయ్య, గ్రామస్తులు పుల్లెల సురేష్, కలవేన అభిలాష్, గరిగంటి సంపత్, నూనేటి అంజి, ఉగ్గే ప్రశాంత్, పాశం కొమురయ్య, కన్నూరి కిరణ్, మంథని కుమార్, వేముల ప్రశాంత్, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తుంగూరులో ఘనంగా 'దుర్గ భవాని రికార్డింగ్ స్టూడియో' ప్రారంభం!

ముఖ్య అతిథిగా ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ మల్లిక్ తేజ్

బీర్ పూర్ ప్రభాత వార్త





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలో సరికొత్త రికార్డింగ్ హంగులతో నూతనంగా ఏర్పాటు చేసిన 'దుర్గ భవాని రికార్డింగ్ స్టూడియో' అత్యంత ఘనంగా ప్రారంభమైంది. తుంగూరు గ్రామానికి చెందిన ప్రముఖ యూట్యూబర్, గల్ఫ్ రిటర్నీ శ్రీనివాస్ స్థానికంగానే స్థిరపడాలనే దృఢ సంకల్పంతో ఈ స్టూడియోను ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ మల్లిక్ తేజ్, ప్రముఖ నటుడు భోగే అశోక్ హాజరై, రిబ్బన్ కట్ చేసి స్టూడియోను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా స్టూడియో అధినేత, మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "గల్ఫ్ దేశాలలో ఎన్నో కష్టాలు పడ్డానని, చాలీచాలని జీతాలతో ఎంతో కాలం వెల్లదీశానని" ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై పరాయి దేశంలో కష్టపడటం కంటే, తన సొంత ఊరిలోనే తనకు నచ్చిన రికార్డింగ్ రంగంలో ఉపాధి పొందుతూ స్థిరపడాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.తుంగూరు గ్రామంలో దుర్గాదేవి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయని, ఆ ఆ ఉత్సవాలను చూసిన తర్వాత ఒక నిర్ణయానికి వచ్చానని ఆ దుర్గామాత ఆశీస్సులతో మరియు దుర్గా లాయర్ స్వామి ఆశీస్సులతోనే తాము దుర్గ భవాని రికార్డింగ్ స్టూడియో'ను ప్రారంభించామని శ్రీనివాస్ వెల్లడించారు. "జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ పెద్దపల్లి జిల్లాల ప్రజలకు, ప్రైవేట్ ఆల్బమ్స్ చేసే కళాకారులకు, రాజకీయ నాయకులకు మరియు ప్రముఖులకు వారి అవసరాలకు తగ్గట్టుగా ప్రచార గీతాలను, భక్తి పాటలను, ప్రైవేట్ సాంగ్స్‌ను అత్యుత్తమ క్వాలిటీతో ఇక్కడ రికార్డ్ చేసి అందిస్తాం. చుట్టుపక్కల ప్రాంతాల కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన కోరారు. తమ ప్రయత్నానికి అందరి ఆశీస్సులు, మద్దతు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సింగర్ రచయిత క్రాంతి కుమార్, ప్రముఖ షార్ట్ ఫిలిం డైరెక్టర్ రచయిత యాక్టర్ భోగే అశోక్, దుర్గా లాయర్ సేవా సమితి అధ్యక్షులు మధు అయ్యగారు, శ్రీ కృష్ణ ఫౌండేషన్ అధినేత ఓగుల అజయ్, ఆడేపు రవి, మిట్టపెల్లి శ్రీనివాస్, ఆడెపు వెంకటేష్, ఆడెపు అశోక్, బండారి వెంకటేష్, అంజి ఎడిటర్లు, నటులు, గ్రామ పెద్దలు, యువత మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

కేకే బర్త్డే సందర్భంగా రక్తదాన శిబిరం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో కేకే మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ,బైరినేని రాము ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు నాయకత్వంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు యువకులు,కాంగ్రెస్ నేతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.అనంతరం మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పలువురు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు,మాజీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,మండల నాయకులు లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,నేరెళ్ల నరసింగం గౌడ్, బైరినేని రాము,కటకం రాజు,కొత్త రవీందర్,జూపల్లి రాజేశ్వరరావు,చేన్నమనేని ప్రశాంత్,మిరాల శ్రీనివాస్ యాదవ్,పొన్నం లక్ష్మ ణ్, ఎగుర్ల ప్రశాంత్,చిట్యాల వెంకన్న,సుద్దాల శ్రీనివాస్ గౌడ్,మిరల శ్రీనివాస్ యాదవ్,జలంధర్ రెడ్డి,భరత్, చోటు,బాబోలి,ఇక్బాల్,గట్టు లింగారెడ్డి,సుద్దాల కర్ణాకర్,శ్రీశైలం,చందు, తిరుపతి రెడ్డి,భాను,గణాధి కిషన్,విజయ్, సర్పంచులు మోర లక్షీ మ్మరాజం,సాగర్,సామల గణేష్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

జిల్లాలో 15 00ఎకరాల ఆయిల్ పామ్ లక్ష్యం

జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి కట్ట లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం 1500 ఎకరాల ఆయిల్ పామ్ సాగును లక్ష్యంగా నిర్దేశించిందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి కట్ట లత ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా ఇప్పటివరకు 141 ఎకరాల్లో డ్రిప్ అనుసంధానంతో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగిందని,ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఆసక్తి గల రైతులు వెంటనే ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.జిల్లాలో గత 4 సంవత్సరాలుగా ఇప్పటికే 5,011 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతోందని వెల్లడించారు.

జమ్మికుంటలో బీజేపీకి భారీ షాక్.. బీఆర్ఎస్‌లో చేరికలు..

కాంగ్రెస్ పాలనపై విసుగుతో.. బీజేపీకి భవిష్యత్ లేదనే నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జమ్మికుంట మండల బీజేపీ అధికార ప్రతినిధి రుద్రవేనా రమేష్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు చిన్న కొమురయ్య, భిక్షపతి, వెంకట నారాయణ, సురేష్ బీఆర్ఎస్ కండువా



కప్పుకుని పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి, రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరం చేసిందని విమర్శించారు. మరోవైపు రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడాల్సిన బీజేపీ నాయకత్వం పూర్తిగా చేతులెత్తేసి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడంలో విఫలమైందన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడిన పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసంతోనే అన్ని పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో జమ్మికుంటతో పాటు హుజూరాబాద్ నియోజకవర్గమంతటా భారీ ఎత్తున చేరికలు కొనసాగుతాయని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గండ్రపల్లి సర్పంచ్ లక్ష్మణ్ రావు, శంభునిపల్లి సర్పంచ్ సదానందం, మాజీ సర్పంచుల ఫోరం నాయకుడు వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు రామస్వామిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

గోమాతల రక్షణ మనందరి సామాజిక బాధ్యత..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ అభివృద్ధి కోసం ఎన్నో సేవలు, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. మూగజీవాలైన గోమాతలు విధుల్లో సంచరిస్తూ ప్లాస్టిక్, విషపూరిత వ్యర్థాలు తింటూ అనారోగ్యానికి గురవుతున్నట్లయని, గోమాతల రక్షణ మనందరి సామాజిక బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పుదరి రేణుక శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ అనేక గోవులు వీధుల్లో సంచరిస్తూ ప్లాస్టిక్, విషపూరిత వ్యర్థాలు, ఆహార అవశేషాలను తింటూ అనారోగ్యానికి గురవుతున్నాయి. కొన్ని గోవులు ప్రాణాలు కూడా కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ప్రతి ఒక్కరినీ బాధించే విషయ మన్నారు. భారతీయ సంస్కృతిలో గోమాతకు అత్యున్నత స్థానం ఉంది. గోవును దేవతా స్వరూపంగా భావించి పూజించే సంప్రదాయం మనది. అలాంటి గోమాతల రక్షణ మనందరి సామాజిక, నైతిక బాధ్యత.. జమ్మికుంట పట్టణంలో ఒక శాశ్వత, ఆధునిక గోశాల ఏర్పాటు చేయడానికి మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైస్ మిల్లర్లు, వ్యాపారవేత్తలు, దాతలు, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవకులు, యువత మరియు ప్రతి పౌరుడు ఏకతాటిపైకి వచ్చి తమ వంతు సహాయ సహకారాలు. అందించాలని కోరారు. రాజకీయాలు, భేదాభిప్రాయాలు, కోపాలు, తాపాలు అన్నింటినీ పక్కన పెట్టి "గోమాత రక్షణ - మన అందరి బాధ్యత" అనే సంకల్పంతో ముందుకు సాగుదాం. మనం కలిసి నిర్మించే గోశాల భవిష్యత్ తరాలకు ఒక గొప్ప సేవగా నిలిచిపోతుందన్నారు. జమ్మికుంటలో గోశాల ఏర్పాటు కావాలి.. ఈ పవిత్రమైన కార్యక్రమానికి మీరందరూ కంకణబద్ధులై ముందుకు వచ్చి జమ్మికుంటకు ఒక ఆదర్శ గోశాలను అందించాలని రేణుక మున్సిపల్ చైర్మెన్, కమిషనర్, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ పాలకవర్గం, అన్ని పార్టీల రాజకీయ నాయకులను కోరారు.

హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ..

ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని అన్ని రంగాల హమాలి కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జమ్మికుంట మండలం కోరపల్లిలో కరీంనగర్ జిల్లా కోఆపరేటివ్ హమాలి కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జమ్మికుంట మండల అధ్యక్షులు వంగ ఓదేలు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానంతరం ఏఐటియుసి రాష్ట్ర నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కోఆపరేటివ్ సొసైటీలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పని భద్రత లేకుండా పని భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని తక్కువ కూలికి పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు దించేటప్పుడు అనేకమైనటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వీరికి ప్రమాద బీమా సౌకర్యం,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించే విధంగా కార్మిక శాఖ ప్రభుత్వ చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం హమాలి కార్మికుల సంక్షేమం కోసం పని భద్రతతో పాటు వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావాలని దీనిపైన రాష్ట్ర మహాసభలో కోఆపరేటివ్ హమాలి కార్మికుల సమస్యలపై తీర్మానం చేయడం జరుగుతుందని రానున్న రోజులలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈనెల 12వ తేదీన కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏఐటీయూసీ జిల్లా మహాసభ జరగనున్నాయని దీనికి కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు. సెప్టెంబర్ లో కరీంనగర్ నగరం లొ సెప్టెంబర్ 6,7, 8 తేదీలలో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభల్లో జిల్లాలోని హమాలి కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోరపెల్లి యువ చైతన్య తాపీ సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్, అధ్యక్షులు కనకం కుమార్ ఉపాధ్యక్షులు బోయిని సమ్మయ్య, టీ నర్సింగరావు సలహాదారులు ఇల్లందుల చందు, బోయిని అంకుస్, పోచయ్య లతోపాటు దాదాపు 20 మంది కార్యకర్తలు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బుచ్చన్న యాదవ ఆధ్వర్యంలో ఏఐటీయుసీలొ చేరారు. ఈ సమావేశంలో కోపరేటివ్ హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మచనపల్లి శ్రీనివాస్, యుగేందర్, గిరవేణి రాజు,తిక్క శ్రీధర్, గేల రాములు కే తిరుపతి, బండారి స్వామి బీర్ల నరేష్, పి రాజయ్య, పి. ఈరన్న, ఎల్ సుమన్,పిల్లి రాజు, పి ఐలయ్య, కిరణ్, బి.రాజు కార్మికులు పాల్గొన్నారు.

వాసవి మినీ ప్రైవేట్ థియేటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్..

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్‌లో, భారత్ గ్యాస్ ఆఫీస్



పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి మినీ ప్రైవేట్ థియేటర్ ను ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్, నిర్వాహకులు యాద శ్రీధర్, అనంతుల సురేష్, తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, కుటుంబ వేడుకలు, స్నేహితుల ప్రత్యేక సమావేశాలు వంటి కార్యక్రమాలను ప్రైవేట్ వాతావరణంలో నిర్వహించుకునేందుకు ఈ థియేటర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లెంకలపల్లి శరత్, బచ్చు భాస్కర్, ప్రసాద్ పలువురు పాల్గొన్నారు..

ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేసి కణితి తొలగించారు. వివరాల్లోకి వెళితే...



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణిగుంట్ల కొమరమ్మ అనే మహిళ గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. చికిత్స కోసం గత రెండు రోజుల క్రితం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. పరీక్షలన్ని నిర్వహించిన వైద్యులు కడుపులో కణితి ఉందని, శస్త్ర చికిత్స అవసరమని తెలిపారు. దీంతో ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీకాంత్ రెడ్డి శస్త్ర చికిత్స చేసి సుమారు నాలుగు కిలోల బరువు గల కణితిని తొలగించారు. ప్రస్తుతం మహిళా ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని తెలిపారు

కమిషన్ల కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడం బీఆర్ఎస్ అవినీతికి నిదర్శనం.

ఏన్కూరులో గోదారమ్మకు ప్రత్యేక పూజలు.

వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్.

ఏన్కూరు,జూలై 10, ప్రభాత వార్త:

కమిషన్ల కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడం బీఆర్ఎస్ అవినీతికి నిదర్శనమని వైరా నియోజకవర్గ శాస న సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులో సీతారామ లిఫ్ట్ కెనాల్ ద్వా రా గోదావరి జలాలు నాగార్జున సాగర్ కాలువలోకి విడుదల చేయడంతో గోదారమ్మకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. సీతారామ లిఫ్ట్ కెనాల్ వంటి ప్రాజెక్టుల ద్వారా గోదావరి నీటిని సాగర్ కాలువలకు మళ్లించడంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు.సీతా రామ లిఫ్ట్ కెనాల్ ద్వారా వచ్చిన గోదావరి జలాలు..నాగార్జున సాగర్ కాలువలో ప్రవహించ డంతో ఆయకట్టు ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.వైరా నియోజకవర్గ రైతుల సాగు నీటి అవసరాల కోసం సీతారామ ప్రాజెక్టు నుంచి..నాగార్జునసాగర్ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చే యడం జరిగిందని ఆ యన అన్నారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్ ఆయకట్టు రైతులకు నష్టం జరగకుం డా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని వైరా రిజర్వాయర్ కు మళ్ళించడం జరుగుతుందని ఆయన అన్నా రు.సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను వైరాకు తీసుకురావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్న ట్లు ఆయన పేర్కొన్నారు.రైతులు అధైర్య పడవద్దు అని రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించే బాధ్యత తనద ని ఆయన స్పష్టం చేశారు.గోదావరి జలాలను నాగార్జునసాగర్ కాలువకు మళ్లించ డం ద్వారా వేలాది ఎకరాలకు సా గునీరు అందే అవకాశం ఉండటంతో పాటు..ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎంతోప్రయో జనం చేకూరుతుందని ఆయన తెలిపారు.రాజీవ్ లింకు కెనాల్ ద్వారా గోదావరి..కృష్ణ జలాలతో అనుసంధానం చే యడం ద్వారా..మధిర..సత్తు పల్లి..వైరా నియోజక వర్గాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన అన్నారు.కాంగ్రె స్ ప్రభుత్వం మాటల ప్రభుత్వ ము కాదని.. చేతల ప్రభుత్వమని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన అనతి కాలములోనే సీతారామ రాజీవ్ లింకు కెనాల్ పూర్తి కావడమే ఇందుకు నిదర్శనమని ఆయన అ న్నారు.ఈ కార్యక్రమంలో సీతా రామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి,ఈఈ బాబురావు,డిఈ చంద్రశేఖర్, వైరా ని యోజకవర్గ ఇన్చార్జి రామ్ పూడి రో శయ్య, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు,సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, ఖమ్మం జిల్లా కమిటీ కార్య దర్శులు కొప్పుల ప్రభావతి రెడ్డి, సామే లు,మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,ఓబిసి మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు,వ్యవసా య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూ క్యా లాలు నాయక్,మాదినేని లెనిన్,గుగులోతు శోభన్ నాయక్, తాళ్లూరి నవీన్, భామన, మాదినేని అశోక్, బానో తు రామారావు,కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.